

ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై
సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..
అధికారులకు కీలక ఆదేశాలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



జీవో 46 రద్దు చేయాల్సిందే :
ఆర్. కృష్ణయ్య డిమాండ్

సంపుటి : 03 సంచిక : 288 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 30-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## జగన్ కు మంచి పేరు వస్తుందనే
# బాబు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు

### 'జగన్‌కు మంచి పేరు వస్తుందనే ఇలా చేస్తున్నారు'

ప్రజా ఆరోగ్యం కోసం వైఎస్ జగన్ ఎంతో తపించి మెడికల్ కాలేజీల తీసుకోస్తే.. వాటిని చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బొత్స నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ బృందం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.



ప్రజా ఆరోగ్యం కోసం వైఎస్ జగన్ ఎంతో తపించి మెడికల్ కాలేజీల తీసుకొస్తే.. వాటిని చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. మిగతా 2లో

## ఇంత జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉన్నారేం?



ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తీవ్రతరమవుతోంది

దేశరాజధాని వాయు కాలుష్యంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.

పిల్లలు ఊపిరి తీసుకోలేని పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నారని.. ఇంత జరుగుతున్న ప్రధాని మోదీ ఏం పట్టనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు.

దేశరాజధాని వాయు కాలుష్యంపై కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2లో

## రూ. 1334 కోట్ల వ్యయంతో
# ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నారు

### ప్రధాన కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం అరుదైన అంశం

అమరావతిని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతాం: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జరుగుతున్న ప్రగతి ప్రజలందరికీ కనిపించేలా పారదర్శకంగా పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం అనేది అరుదైన అంశమని, ఆ ఘనతను అమరావతి సాధించిందని పేర్కొన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జరుగుతున్న ప్రగతి ప్రజలందరికీ కనిపించేలా పారదర్శకంగా పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అమరావతిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో బ్యాంకులు, మిగతా 2లో

## వాస్తవాలు నేను నిరూపిస్తా: కౌశిక్‌రెడ్డి



- చెక్ డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాస్ట్ చేసినట్లు అనుమానాలున్నాయని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు.
- వాస్తవాలను తాను చూపిస్తానంటూ సవాల్ చేశారు కౌశిక్‌రెడ్డి.
- వాస్తవాలు చూపిస్తే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావ రాజకీయాల నుంచి తప్పుకుంటారా?, అని ప్రశ్నించారు.

చెక్ డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాస్ట్ చేసినట్లు అనుమానాలున్నాయని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. వాస్తవాలను తాను చూపిస్తానంటూ మిగతా 2లో

## బీసీ బిల్లుపై ప్రధానితో
# చర్చలకు సిద్ధం

నిర్ణీత ఫార్మాట్‌లో సమాచారం ఇచ్చేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగం

రాష్ట్ర ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పాల్గొన్న బీజేపీ ఎంపీలు.. బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీల గైర్హాజరు

ప్రధాని మోదీ సమయం ఇస్తే బీసీ బిల్లుపై చర్చించేందుకు సీఎం రేవంత్ అధ్యక్షతన ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తీసుకురావాలని ఎంపీలను కోరారు.

నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వాలని లేదా ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పెట్టాలని సూచించారు.

అన్ని పార్టీల ఎంపీలు ప్రధానమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరారు.

పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర ఎంపీలతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్‌కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, నగేష్ పాల్గొన్నారు. మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు.

**ఆయన సమయమిస్తే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్తాం**

**రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు ప్రధానిని కలిసి వినతిపత్రం ఇవ్వాలి**

**రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రానికి లేఖలు రాశాం**

**పార్లమెంటు సమావేశాల్లో ఆ అంశాలను ప్రస్తావించండి**



రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకతీతంగా ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంట్‌లో ఎంపీలు అడగాలనుకునే సమాచారాన్ని వీలైనంత త్వరగా అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ప్రధాని మోదీ సమయం ఇస్తే బీసీ బిల్లుపై చర్చించేందుకు సీఎం రేవంత్ అధ్యక్షతన ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకంగా మిగతా 2లో

## కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీలు



- బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు.
- ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.
- రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు.

బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. హనుమకొండలో ఎంపీ ఈటల రాజేందర్ ఏబీఎన్ మిగతా 2లో

## పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి దూసుకెళ్లిన రైలు.. 11 మంది దుర్మరణం



పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది కార్మికులు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది మిగతా 2లో


## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్

వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో మిగతా 2లో

## ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం

'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటన

బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధానంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై మిగతా 2లో

## నిర్మలా సీతారామన్ ది తల్లిలాంటి ప్రేమ



- కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ది తల్లిలాంటి ప్రేమ అని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.
- అక్కడకు హాజరైన బ్యాంకుల ప్రతినిధులను, అధికారులను ఉద్దేశిస్తూ వారి అపాయింట్మెంట్ దొరకడం కూడా కష్టమన్నారు.

కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ది తల్లిలాంటి ప్రేమ అని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మిగతా 2లో

## 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా
# అమరావతి పనులు

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములు ఇచ్చారని, ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచంలోనే ఈ తరహాలో ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అన్నారు.

'అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది.

దాంతో అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థికస్థితిని గుర్తించి కేంద్రం సహాయ సహకారాలు అందిస్తోంది

రాజధాని అమరావతిని మరో స్థాయికి తీసుకెళ్లాలా పనులు చేసి చూపిస్తాం. దేశం మొత్తం ద గర్వపడేలా అమరావతిని తీర్చిదిద్దుతాం.

అందుకు ముఖ్య కారణం ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అమరావతి నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులు అందించారు

ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ ఏర్పాటయ్యాక ప్రధాని మోదీ రాజధాని అమరావతి పనులను మళ్లీ శంకుస్థాపన చేసి పనులు రీస్టార్ట్ చేశారు. మార్చి 2028 నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.


తాజాగా రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల భవనాలకు నేడు శంకుస్థాపన చేశారు.

**కేంద్రం సహకారంతో ఏపీలో పలు రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం.**

**టెక్నాలజీని అందిపుచ్చుకునే హబ్గా రాజధానిగా అమరావతిని మార్చుతాం.**

**టెక్నాలజీ హబ్గా అమరావతి..**

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములు ఇచ్చారని, ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు, మిగతా 2లో



కేంద్రం సహకారంతో ఏపీలో పలు రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. రాజధాని అమరావతిని మరో స్థాయికి తీసుకెళ్లాలా పనులు చేసి చూపిస్తాం. దేశం మొత్తం గర్వపడేలా అమరావతిని తీర్చిదిద్దుతాం.

## పరకామణి చోరీ కేసులో దోషులకు శిక్ష పడాల్సిందే.



- నా పదవీకాలం తర్వాతే ఆ విషయం బయటపడింది
- పరకామణి కేసులో సీఐడీ విచారణకు హాజరైన వైవీ సుబ్బారెడ్డి
- రెండు గంటల పాటు ప్రశ్నించి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అధికారులు
- తన పదవీకాలం ముగిశాకే విషయం వెలుగులోకి వచ్చిందన్న వైవీ

పరకామణి కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విచారణ ముగిసింది. విజయవాడలోని మిగతా 2లో

## నామినేషన్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు



**సూర్యాపేట,తుంగతుర్తి నవంబర్ 29(అఖండ బూమి న్యూస్):** గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మల్లెపాక సాయిబాబా వార్డు సభ్యుల నామినేషన్ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు, సంకినేని వరుణ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ ప్రజలు, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, సంకినేని అభిమానులు నామినేషన్ ర్యాలీలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** చిన్న మల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించారు. వరి కొనుగోలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ను వేగవంతం చేయాలని, అవసరమైన టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,రోజువారీగా ఎన్ని క్వింటాళ్ల వరి లోడింగ్ జరుగుతున్నది అన్న దాని పై పర్యవేక్షణ పెంచాలని ఐకెపి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.వరి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, %ఎ% శ్రీకాంత్, ఏపీఎం మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...



**నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రం లోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ఈ రోజుతో ముగియనున్న నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ నేటితో 29వ తేదీతో మొదటి విడత ముగియనున్నదని అన్నారు. 30వ తేదిన స్క్రూటినీ నిర్వహించడం జరుగుతుందన్నారు. నామినేషన్ కోసం వచ్చే అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి క్రమబద్ధంగా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో తగిన వసతులు ఏర్పాటు చేయాలని సంబంధించిన సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాల కొరకు నిర్వహిస్తున్న ఎన్నికలను ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు దాత కోచగంటి స్రవంతి భానుశర్మ దంపతులు అన్నప్రసాద వితరణ



**రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నేటికీ 12వ రోజు నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత కోచగంటి స్రవంతి భానుశర్మ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులతో పాటు పినపాక ప్రభాకర్,నక్కల వెంకటేష్,మలినేని సాంబశివ రావ,వెంకట క్రిష్ణ రెడ్డి,కట్ట వెంకటేష్,మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, అయ్యప్ప స్వామి సేవలో కాసోజు శివ స్వామి, ఆర్ ఎన్ రాజు స్వామి,పవన్ స్వామి,శివ స్వామి,రాఘవేందర్ స్వామి,రాజేష్ స్వామి,క్రిష్ణ స్వామి,వినయ్ స్వామి తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## మారువేషంలో మాదకద్రవ్యాల గుట్టు రట్టు చేసిన ఎస్పీ



**హైదరాబాద్ నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** ఢిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా నడుస్తున్న భారీ నైజీరియా మాదకద్రవ్యాల ముఠా గుట్టును రట్టు చేసేందుకు తెలంగాణ బృందం ఢిల్లీ పోలీసులతో కలిసి చేదించారు. ఈగల్ డైరెక్టర్ సందీప్ సౌండ్ ఇలియా చేపట్టిన అద్భుతమైన అండర్ కవర్ మిషన్ తో నైజీరియా ముఠా గుట్టు రట్టయింది. నైజీరియన్ మాదకద్రవ్యాల ముఠాల మూలాలను తెలుసుకొని బయట పెట్టేందుకు ఆయన ఏకంగా ఏడు రోజులపాటు మారువేషంలో ఉమన్ గడ్ ప్రాంతంలో నైజీరియన్ల మధ్య గడిపారు. చెత్త ఏరుకుని జీవించే వ్యక్తితో ఆయన స్నేహం పెంచుకొని, ఆ వ్యక్తి సహాయంతో మాదకద్రవ్యాల ముఠాలోకి చేరి, పూర్తి సమాచారం సేకరించారు. ఎస్పీ చేసిన సాహసాన్ని దేశ ప్రజలు కొనియాడారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డి పల్లె సర్పంచ్ ఏకగ్రీవం

**హైదరాబాద్ నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామం అయినా మహబూబ్నగర్ జిల్లాలోని కొండారెడ్డి పల్లె సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. ఎస్సీ రిజర్వేషన్ ఉన్న ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి మొత్తం 15 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ పెద్దలు, పెద్దమనుషులు, గ్రామ ప్రతినిధుల సమ్మతితో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా చేయాలని నిర్ణయించారు. 15 మంది అభ్యర్థుల పేర్లలో ఒక అభ్యర్థిని ఎంపిక చేసి, ఆయన పేరును ఫీల్డ్ కవర్ ద్వారా అధికారికంగా ప్రకటించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఐక్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు....

# కల్లుగీత వృత్తిని ఆధునికరించాలి

నీరాను ప్రభుత్వమే ప్రచారం చేయాలి.

మద్యం వల్ల జరిగే నష్టాలపై ప్రభుత్వం ప్రచారం చేపట్టాలి.

కుల, మతాల మధ్యపై చిచ్చు పెడుతున్న బిజెపి.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధుల మహాసభను ప్రారంభించిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి







**సూర్యాపేట, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కల్లు గీత వృత్తిని ఆధునికరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో ) జరిగిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెడుతూ ఐక్యంగా ఉన్న దేశ ప్రజలలో అశాంతిని నెలకుతుందన్నారు. రాజ్యాంగం మీద దాడి, జర్నలిస్టుల మీద దాడి, ప్రశ్నించే గొంతుల మీద దాడి జరుగుతుందన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. భూమి, భుక్తి, విముక్తికై జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటి గడ్డ సూర్యాపేటలో కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుపుకోవడం స్ఫూర్తిదాయక%శీ% అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికి భూమి, గీసే వాడికే చెట్టు అనే నినాదం ఆనాడే పుట్టిందన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.

**కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.**

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని వీరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ ఆయన మాట్లాడుతూ లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ (వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో) హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలకు హాజరైన ప్రతినిధులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ముగ్గురు డాక్టర్లు వచ్చిన ప్రతినిధుల ఆరోగ్యాన్ని పరిశీలించి, తగిన టెస్టులు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకుముందు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ సూచికంగా కల్లుగీత కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు పామన గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి గీత సంగం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం పూలమాల వేసి నివాళి అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బాలగాని జయరాములు, ఎస్ రమేష్ కుమార్, మడ్డి అంజిబాబు, బుర్ర స్వప్న అధ్యక్ష వర్గంగా వ్యవ్య రించారు. సంతాప తీర్మానాన్ని కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో కౌడిన్య అమెరికన్ ఆఫ్ నార్త్ ఇండియా అసోసియేషన్ చైర్మన్ నాతి శ్రీనివాస్ గౌడ్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల్ల బాలకృష్ణ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్,బ్యాండు, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంత కుమార్ పాల్గొని సౌహార్ధ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, బూడిద గోపి, ఉషా గాని వెంకట నరసయ్య, ఎల్గూరి గోవింద్,బండ కింది అరుణ్, గాలి అంజయ్య, బైరు నరేందర్, చింతల మల్లేష్, భీమ గాని అంజయ్య, కక్కిరేణి సత్యనారాయణ, మడ్డి అంజిబాబు, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్ధన్, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, సాయికుమార్, బట్టిపల్లి నాగ మల్లయ్య, గుండ గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత

శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్

బాధ్యత:మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్









**బెల్లంపల్లి నవంబర్ 29(అఖండ భూమి న్యూస్):** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శనివారం బెల్లంపల్లి లోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో బెల్లంపల్లి ఏసీపీ ఎ.రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు,సిబ్బందికి విధులు, చేయవలసిన పని,చేయకూడని పనులు ప్రవర్తన నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ముఖ్య అతిథిలు గ హాజరై రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా,నిష్పాక్షపాతంగా, చట్టబద్ధంగా జరగేందుకు పోలీస్ అధికారులు,సిబ్బంది అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీసీపీ,ఏసీపీ లు మాట్లాడుతూ...పోలీస్ సిబ్బందికి ఎన్నికల వ్యవహారంపై సమగ్ర అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది చేయాల్సిన ముఖ్య విధులు...ఎన్నికల కాలంలో ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం,ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు,సున్నిత,అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంపు,అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు,వస్తువులపై 24%ఇ%7 జాగ్రత్త, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు, మహిళా,వృద్ధుల,దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి,ఫ్లాగ్ మార్చ్‌లు,ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడం,ప్రజలను,ఓటర్లు ను ప్రలోబాలకు గురిచేసే మద్యం,డబ్బు పంపిణీ,బహుమతుల పంపిణి, చీరలు, వస్తువులు పంపిణి,బెదిరింపులు, దాడులు,గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టడం, అన్ని ప్రభుత్వం శాఖల సమన్వయంగా పని చేయడం,అభ్యర్థులు, ప్రతినిధులు, ఫిర్యాదు దారులతో నిష్పాక్షికంగా వ్యవహరించడం,సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

**పోలీస్ అధికారులు సిబ్బంది చేయకూడని పనులు..**

ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగా ప్రవర్తించడం,పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు, హెచ్చరికలు,సూచనలు చేయడం,పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం,అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా ప్రత్యేక అవకాశం కల్పించడం,ఓటర్లను భయపెట్టడం,పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం,ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం,విధులకు హాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం,లోపభూయిష్టంగా పని చేయడం,విధుల్లో ఉన్న సమయంలో రాజకీయ చర్చలు, వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదు అని తెలిపారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళి పోలీస్ సిబ్బంది తెలుసుకోవాల్సిన విషయాలు**

చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించాలి. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు, మైకింగ్, ఫ్లెక్సీలు, సభలు,అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలి.ప్రజా మార్గాల్లో ర్యాలీలకు ట్రాఫిక్ నియంత్రణఅదే సమయంలో ప్రత్యర్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలి.ఆయుధాలు, లైసెన్స్ ఉన్న గన్‌ల కస్టడీకి సంబంధించి నిర్ణీత మార్గదర్శకాలను కఠినంగా పాటించాలి.మద్యం దుకాణాల సమయాల నియంత్రణ,డ్రై డేస్ అమలులో కఠిన పర్యవేక్షణ, పోలింగ్ మరియు కౌంటింగ్ సెంటర్ల వద్ద అనుమతి లేని వ్యక్తులు,వాహనాల ప్రవేశం నిషేధం. ఎగ్జిట్ పోల్,ఓటింగ్ ట్రెండ్‌లపై ఏ రకమైన పబ్లిక్ వ్యాఖ్యలు పోలీస్ సిబ్బంది చేయరాదు.ఎన్నికల ప్రక్రియలో ఏ వర్గానికీ ప్రాధాన్యం ఇవ్వకూడదు చట్టం అందరికీ సమానమే అని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఎ. రవికుమార్,బెల్లంపల్లి రూరల్ సిఐ సి హెచ్. హనోక్,తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం జరిగేంత వరకు స్థానిక ఎలక్షన్ లు రద్దు చేయాలి రద్దు చేయాలి

– రోడ్డెక్కిన గోదారమ్మ క్యాంపు స్థానిక ప్రజలు



**బూర్గంపాడు, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న గోదారమ్మ క్యాంపు ప్రజలు మా ఊరికి ఎటువంటి పథకాలు అందకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలయాపన చేస్తున్నారని, జాతీయ ప్రధాన రహదారిపై దాదాపుగా గంటసేపు రాస్తారోకు నిర్వహించారు. ఎలక్షన్లు ఉన్నప్పుడు మా క్యాంపుకు వచ్చి మీకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఎలక్షన్లు అవ్వగానే క్యాంపు లో ఉన్న సమస్యలను విస్మరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కాబట్టి ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లో తక్షణమే రద్దుచేసి మా ఊరి అభివృద్ధికి పాటుపడాలని రాస్తారో నిర్వహిస్తున్న గోదారమ్మ క్యాంపు ప్రజలు.తక్షణమే ఎలక్షన్ కమిషనర్ రావాలంటూ నినాదాలు చేస్తున్న స్థానిక ప్రజలు, ఈ కార్యక్రమంలో క్యాంపు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని క్రీడాప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో మేరీ శౌరీ విశేష కృషి చేశారు : ప్రత్తిపాటి

ఉపాధ్యాయురాలి పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పదవీ విరమణ తర్వాత కూడా విద్యార్థులు, పాఠశాలల బాగోగులపై దృష్టి పెట్టే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారని, అలాంటి అతికొద్ది మందిలో శ్రీమతి మేడపల్లి మేరీ శౌరీలు ఉండటం సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు గర్వపడాల్సిన అంశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. లింగారావుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన మేరీ శౌరీ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. ఆమె సత్కరించిన అనంతరం విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరడం అభినందనీయం..**

వ్యాయామ ఉపాధ్యాయురాలిగా మేరీ శౌరీ విద్యార్థుల్లోని క్రీడా సామర్థ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని, ఆమె అందించిన సేవలకు గుర్తుగా కార్యక్రమానికి విచ్చేసిన సహచరులు, విద్యార్థులే నిదర్శనమని ప్రత్తిపాటి తెలిపారు. పదవి నుంచి రిటైరయ్యే రోజు కూడా ఆమె పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను తన దృష్టికి తీసుకురావడాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాభివృద్ధి విషయంలో లింగారావుపాలెం గ్రామస్తులంతా ఒకే తాటిపై నిలవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. లింగారావుపాలెం మహిళలకు రాజకీయ చైతన్యం ఎక్కువన్న ప్రత్తిపాటి. తెలుగుదేశం ఆవిర్భావం నాటి సంఘటనల్ని, నాడు వారు పార్టీపై చూపిన అభిమానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,**

మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని విజయవంతం చేయండి : డియంహెచ్ఓ డా.ఈబి.దేవి

**అనంతపురం, ( ఏబీ నెట్వర్క్) నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):–** డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డియంహెచ్ఓ డా.ఈబి.దేవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని, భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీటీసీ కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడంతోపాటు, హెచ్ఐవి ఉందని నిర్ధారణమైన వారికి ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్




కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహించి అనంతరం హెచ్ఐవితో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1వ తారీఖున విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ఈఈఓ త్యగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో రోడ్లపై గుంతలు.. రైతాంగానికి చింతలు : ప్రత్తిపాటి

గత పాలకులు ఐదేళ్లలో బాగుచేయలేని రోడ్లను .. కూటమిప్రభుత్వం ఏడాదిలో సరిచేసింది

ఐదేళ్లలో రైతులకు టార్పాలిన్లు..స్ప్రేయర్లు.. సాగు పనిముట్లు ఇవ్వనివారు నేడు వ్యవసాయంపై మాట్లాడటం సిగ్గుచేటు

మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా ఉండి పట్టుదల, పంతాలు వీడి ప్రజలకు, రాష్ట్రానికి మేలు చేయాలి

కొండవీడు టెంపుల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందితే,వ్యాపార.. వ్యవసాయ రంగాలపై ఆధారపడిన స్థానికుల ఆదాయం పెరుగుతుంది

యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేటలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

లింగారావుపాలెం బోయపాలెం మధ్య రూ.2.40కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.









**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఐదేళ్లలో కనీసం ఎక్కడా రోడ్లపై చిన్న గుంత పూడ్చనివారు, ఒక్క రైతు కుటుంబానికి అండగా నిలిచి ఒక్క ఎకరా దిగుబడి పెంచలేని వారు పనిచేస్తున్న ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ముక్కూ, ముఖం తెలయని వారి నమ్మి మోసపోయిన గ్రామ ప్రజలు ఇప్పటికైనా తమ భవిష్యత్ తో పాటు, గ్రామాలు, రాష్ట్రాభివృద్ధిపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. గత పాలకులు తమ స్వార్థం చూసుకొని రోడ్లపై గుంతలు... రైతులకు చింతల్ని (కష్టాలు) కానుకగా అందించారన్నారు.యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. తొలుత లింగారావుపాలెం నుంచి బోయపాలెం వరకు రూ.2.40 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి, వారితో మాట్లాడి సాగు విధానాల్లో అనుసరించడానికి చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే లింగారావు పాలెం కేంద్రంగా చుట్టుపక్కలున్న అన్ని ప్రధాన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి చెప్పారు. బోయపాలెం %-% లింగారావుపాలెం, యడ్లపాడు- లింగారావుపాలం, ఫిరంగిపురం-లింగారావుపాలెం రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలోనే నాదెండ్ల %-% లింగారావుపాలెం రోడ్డు కూడా పూర్తవుతుందన్నారు. జగన్ చేసిన అప్పులు తీర్చడంతో పాటు ప్రజల ఆదాయం పెంచి, సంక్షేమ..అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు.

**కొండవీడు అభివృద్ధి ఆధాయం పెరుగుతుంది...**

ప్రముఖ పర్యాటక ప్రదేశమైన కొండవీడు కోటను జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తామని, కొండవీడును టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేసి, ఈ ప్రాంత ప్రజలు గర్వించేలా మారుస్తామని ప్రత్తిపాటి తెలిపారు. చారిత్రక ప్రాధాన్యమున్న కొండవీడు కోట అభివృద్ధితో, వ్యాపారం..వ్యవసాయంపై ఆధారపడి బతికే కుటుంబాలకు ఆదాయం పెరుగుతుందన్నారు. జాతీయ రహదారికి కొండవీడును అనుసంధానించే పనుల్ని ఎట్టిపరిస్థితుల్లో మార్చినాటికి ప్రారంభమయ్యేలా చూస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. మూడు చెరువులు కొండపై ఉండటం కొండవీడు పర్యాటకాభివృద్ధికి ఎంతగానో దోహదపడు తుందన్నారు.

**వైసీపీ హయాంలో రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు కూడా ఇవ్వలేదు..**

నూతన సాగు విధానాలు అవలంబించే దిశగా రైతాంగాన్ని సన్నద్ధం చేసేందుకే ముఖ్యమంత్రి పంచసూత్రాలు ప్రవేశ పెట్టారన్న ప్రత్తిపాటి.. గత ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయం, మోసం మాటల్లో చెప్పేది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. రైతులు లాభదాయకమైన పంటల సాగుపై మొగ్గుచూపాల్సిన సమయం వచ్చిందని, కేంద్ర ..రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీసీఐ కొనుగోళ్లలో పత్తి రైతులు తెలియచేసిన సమస్యల్ని ఇప్పటికే ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనన్న ప్రత్తిపాటి, ఒకటో తేదీ నుంచి నిబంధనలు సరళతరం అవుతాయన్నారు. అర్హులకు అన్యాయం చేసి, అనర్హులకు పింఛన్లు ఇవ్వడంలో కూడా వైసీపీ ప్రభుత్వం పోటీ పడుతుందన్నారు. పుట్టినప్పటి నుంచి మరుగుజ్జుగా ఉన్న రాకేశ్ అనే యువకుడికి పింఛన్ మంజూరయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.

**పట్టుదలకు పోకుండా ప్రజలకోసం పనిచేయండి..**

కూటమిపార్టీల ఐక్యత రాష్ట్రానికి, మనకు ఎంతో బలమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు, అభిప్రాయాలు గౌరవిస్తూ ప్రజలకోసం సమిష్టిగా పనిచేద్దామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఐదేళ్లు ఎంత నరకం చూశామో అందరికీ తెలుసు నన్న ప్రత్తిపాటి.. కూటమిపార్టీల మధ్య కలహాలు, కంటగింపులకోసం వైసీపీ నాయకులు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి.. మూడుపార్టీల శ్రేణులు పట్టుదలకు పోకుండా ఐక్యంగా ప్రజలకోసం పనిచేయాలని ప్రత్తిపాటి హితవుపలికారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు పోపూరి వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జి మద్దూరి శ్రీనివాస రెడ్డి, యూనిట్ ఇంచార్జి తోకల రాజేష్, గ్రామ అధ్యక్షులు సుధీర్, మండల రైతు అధ్యక్షులు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాఘవయ్య, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, భాస్కర్, మాణిక్యారావు, కూటమి నాయకులు,అగ్రికల్చర్ అధికారులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైల్వే మార్గం.. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుంది : ప్రత్తిపాటి

రాజధాని అమరావతి అనుసంధానంతో భవిష్యత్ లో చిలకలూరిపేట వాసులకు ఎనలేని ప్రయోజనాలు

నూతన రైల్వే లైన్ అంశంపై వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి ప్రాజెక్ట్ సాకారమయ్యేందుకు తన వంతు కృషి చేస్తాను

శావల్యాపురం %-% బాపట్ల రైల్వే సాధన సమితి సభ్యులకు ప్రత్తిపాటి హామీ.



**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లాలోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన చిలకలూరిపేటకు మంచి రహదారుల ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించినట్టే.. నూతన రైల్వే మార్గంపై కూడా దృష్టి పెట్టాలని, శావల్యాపురం నుంచి బాపట్లకు రైల్వే లైను ఏర్పాటు ఆవశ్యకతను కూటమి మరియు కేంద్ర ప్రభుత్వాలను సంప్రదించాలని బాపట్ల మరియు శావల్యాపురం రైల్వే సాధన సమితి సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును కోరారు. శనివారం ఆయన్ని తన నివాసంలో కలిసిన సభ్యులు, నూతన రైల్వే మార్గం విధివిధానాలు, సాధ్యాసాధ్యాలను వివరిస్తూ పల్నాడు ప్రాంతానికి కలిగే ప్రయోజనాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటికి అందచేశారు.

**వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుంది**

సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. చిలకలూరిపేట పట్టణ కేంద్రం గుండా రైల్వే లైను నిర్మాణం జరిగితే నియోజకవర్గ ప్రజలకు ప్రయాణపరంగా, వాణిజ్యపరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ అంశంపై గతంలోనే తాను ప్రభుత్వాన్ని సంప్రదించానని, ఇప్పుడు మీరు కూడా కలిసిరావడం రైల్వే లైన్ ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. హుబ్లీ, బెంగుళూరు నుంచి వచ్చే రైళ్లు, గూడ్సులు విజయవాడ-గుంటూరు మార్గంలో కాకుండా బాపట్ల, రేపల్లె, మచిలీపట్నం, నరసాపురం చేరుకోవడానికి ఈ మార్గం తేలికగా ఉంటుందన్నారు.శావల్యాపురం %-% బాపట్ల రైల్వే లైను శావల్యాపురం, వెల్లల చెరువు, సంతమాగులూరు, కొండకావూరు, చిలకలూరిపేట, పెదనందిపాడు మీదుగా బాపట్లకు చేరుతుందన్నా రు. ఈ లైన్ అటు కాకినాడ, విజయవాడ చెన్నైకు, ఇటు బెంగుళూరు, హైదరాబాద్ లను అనుసంధానించే రైలు మార్గానికి చిలకలూరిపేట మంచి కేంద్రబిందువుగా నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. అంతేకాకుండా ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రమైన కోటప్పకొండ అభివృద్ధికి, భక్తుల రాక మరింత పెరగడానికి ఈ రైల్వే లైను దోహదం చేస్తుందన్నారు. కొండకావూరు నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలోని కోటప్పకొండకు వెళ్లడం భక్తులకు తేలికప్రయాణమే అవుతుందని, దీనిపై దేవాదాయశాఖను కూడా సంప్రదించి, రైల్వే లైను మార్గం సుగమమయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి సభ్యులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొండవీడును కూడా ఈ మార్గంతో అనుసంధానించేలా చూస్తానన్నారు. రైల్వే సాధన సమితి సభ్యుల ఆలోచనలు, అభిప్రాయాలను స్వాగతించి, వారిని అభినందించిన ప్రత్తిపాటి. ఈ ప్రాజెక్టుపై నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లతో కూడా మాట్లాడాలని రైల్వే సాధనా సమితి సభ్యులకు సూచించారు. వారి సహకారంతో ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా ఐక్యగా ముందుకెళదామని ప్రత్తిపాటి సభ్యులకు సూచించారు. రైల్వే లైన్ అంశాన్ని వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి చిలకలూరిపేట వాసుల ఆకాంక్షలు నెరవేర్చ డానికి తనవంతు కృషి చేస్తానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.ప్రత్తిపాటిని కలిసిన వారిలో శావల్యాపురం %-% బాపట్ల రైల్వే లైన్ సాధనా సమితి ప్రెసిడెంట్ గోగినేని నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గుడిపల్లి నాగభూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలూరి శ్యామ్ మోహన్ రావు, సెక్రటరీ తోట బ్రహ్మస్వాములు, ట్రెజరర్ మరియు ప్రచార కార్యదర్శి వెల్లంపల్లి రాము (శ్రీరాములు) తదితరులు ఉన్నారు.

# ముసిడిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

–జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మెంబర్, కె.వి.రమణ.





**దేవరాపల్లి, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా,దేవరపల్లి మండలం ముసిటిపల్లి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం విఆర్వో ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ కె.వి రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాల్గొన్న ప్రజలు ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను ఒక్కొక్కరుగా వివరించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య మెరుగుపరచాలని, ఎప్పుడూ కట్టిన కాలనీ ఇల్లు వర్షానికి పారిపోతున్నాయని ఇంటిలో ఉండడానికి ఇబ్బంది పడుతున్నామని కొత్త ఇల్లు సాంక్షన్ చేయాలని, అలాగే బీఫారం భూములు సమస్యలు ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని. ఎస్సీ కాలనీలో ఉన్న నిరుద్యోగ పిల్లలకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన డివిఎంసి మెంబర్ కెవి రమణ విషయాలన్నింటినీ మిల్స్ బుక్స్ లో రాయించి, వచ్చే విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా మీటింగ్ లో కలెక్టర్ గారి చర్చించి సమస్యలు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముసిడిపల్లి ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అరకు టీడీపీ ఇంచార్జిని కలసిన కివర్ల టీడీపీ శ్రేణులు

పలు గ్రామాలకు రోడ్డు మంజూరు కొరకు వినతి.

కివర్ల పంచాయతీపై ప్రత్యేక ద్రుష్టి పెట్టమని అడిగాం

–కె.లక్ష్మణ్ రావు, పంచాయతీ టీడీపీ తెలుగు రైతు అధ్యక్షులు.



**అనంతగిరి, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పరిధిలో గల కివర్ల పంచాయతీలో పలు సమస్యలపై ఏపీఎస్ఆర్టిసి విజయనగరం జోన్ చైర్మన్, అరకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సివేరి దొన్ను దొర కు కివర్ల పంచాయతీ టీడీపీ తెలుగు రైతు అధ్యక్షులు కొండ తమాల లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...కివర్ల పంచాయతీలో జాలాడ గ్రామంలో జలజీవన్ మిషన్ సెంక్షన్ లో ఉన్న నేటికీ నిర్మాణం చెయ్యలేదన్నారు, దింతో కిలోమీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకుంటున్న మన్నారు, నక్కులమామిడి గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలనీ,కివర్ల మెయిన్ రోడ్డు నుండి రాళ్ళగరవు వరకు రోడ్డు మంజూరు చేయాలనీ, అలాగే వంతర్బ మెయిన్ రోడ్డు నుండి జంపపుట్టు నుండీ కన్నంగురువు వరకు రోడ్డు మంజూరు చేయాలనీ, వంతర్బ మెయిన్ రోడ్డు నుండి అడ్డతీగ నుండి పందిరిమామిడి వరకు రోడ్డు మంజూరు చేయాలనీ కొరమన్నారు, అలాగే కివర్ల పంచాయతీ పరిధిలో గల టెంకలవలస, చిడిగరవు,అడ్డతీగ,వంతర్బ, నక్కులమామి,జంపపుట్టు, ఉబ్బలు,గజ్జెలగరవు, జాలాడ,కివర్ల,గ్రామాలకు సీసీ రోడ్డులు మంజూరు చెయ్యాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కివర్ల పంచాయతీ టీడీపీ తెలుగు రైతు అధ్యక్షులు కొండతామల లక్ష్మణ్ రావు, మండల టీడీపీ యువజన నాయకులు కోట నాగేష్, పాంగి వెంకటరమణ, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బాడం ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దృష్టికి బూధరాల్ల సమస్యలు


వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్ , గ్రామస్తులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అతి మారుమూల పంచాయతీ పరిధిలో గల వివిధ గ్రామాల సమస్యలను పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని బూధ రాళ్ల పంచాయతీ వార్డు మెంబర్ సాగిన సంజీవ్ తెలిపారు. పాడేరులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి స్వగృహంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో నల్లబెల్లి చీడిపల్లి, కొత్త వీధి బి సింగవరం సూదులపాడు గ్రామస్తులతో ఆయా గ్రామాల్లో నూతన పాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో రహదారులను నిర్మించాలని వినతిపత్రం అందివ్వడం జరిగిందని సంజు తెలిపారు. వీటిపై గిడ్డి ఈశ్వరి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ అధ్యక్షులు కూనిసెట్టి చంద్రరావు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి బూధరాళ్ల సమస్యలు

బూధ రాళ్ల వార్డు మెంబర్ సాగిన సంజీవ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అతి మారుమూల పంచాయతీ బూధ రాళ్ల పరిధిలో గల నల్లబెల్లి బి కొత్త వీధి బి సింగవరం చీడిపల్లి, సూదులుపాడు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని పాడేరులో నిర్వహించిన గ్రీవెన్స్ లో వినతి పత్రం అందివ్వడం జరిగిందని బూధ రాళ్ల వార్డు మెంబర్ సాగినసంజీవ్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో సంజీవ్ మాట్లాడుతూ బోదరాళ్ల పంచాయతీ పరిధిలో శిథిల అవస్థలో ఉన్న వివిధ పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలని అదేవిధంగా రహదారులు లేని గ్రామాలకు పక్కా రోడ్లు నిర్మించాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ అధ్యక్షుడుకూనిశెట్టి చంద్ర రావు ఐదు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# కుంగ్ ఫూ వంటి ఆత్మరక్షణ విద్యలపై యువత దృష్టి పెట్టాలి : ప్రత్తిపాటి

న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ లో శిక్షణ పొందిన శిక్షకులకు సినీ నటులు నరేశ్ తో కలిసి బ్లాక్ బెల్ట్స్ అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆత్మరక్షణ విద్యల్లో కుంగ్ ఫూకు ఉన్న ప్రాధాన్యత, ఆదరణ ఎప్పటికీ తగ్గడం లేదని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు, నరేశ్ వంటి సినిమా నటులు, ఇతరు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ విద్యను ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటియువత ఈ విద్యపై ఆసక్తి పెంచుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం నరసరావుపేటలో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన శిక్షకులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ప్రముఖ నటులు నరేశ్ చేతులమీదుగా నిర్వాహకులు బ్లాక్ బెల్ట్ లు అందచేయించారు. బ్లాక్ బెల్టులు అందించిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులు సమావేశంలో మాట్లాడారు.దక్షిణ భారతదేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులున్న మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ గా న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ నిలిచిందని ప్రత్తిపాటి తెలిపారు. అటువంటి సంస్థ నేటి యువతకు కుంగ్ ఫూ ను చేరువ చేయడం అభినందించాల్సిన అంశమన్నారు. అన్నిరంగాల్లో యువకులతో పోటీపడుతున్న నేటి యువతులు తమ స్వీయ రక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే వంటి విద్యలు నేర్చుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. నరసరావుపేటకు చెందిన ప్రముఖ నటి, దర్శకురాలు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత స్వర్గీయ శ్రీమతి విజయనిర్మల విగ్రహ ఏర్పాటుకు కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. విజయనిర్మల విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, గట్టినేని రమేష్, న్యూ మాంక్స్ కుంగ్ ఫూ నిర్వాహకులు తదితరులున్నారు.

అఖండ భూమి

ఆదివారం 30-11-2025

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కోర్పు సాయి తేజ దంపతులు



**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కోర్పు సాయి తేజ పుట్టినరోజు సందర్భంగా కలియుగ తిరుమలలో ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామివారిని వేకువ జామున విఐపి బ్రేక్ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ గారికి, మా ప్రియతమ యువ నాయకుడు జ్యోతుల నవీన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాననిసోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## నందికొట్కూరులో మున్సిపాలిటీ డీఈపై కౌన్సిలర్ల ఆగ్రహం




**నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ ఆఫీస్ ఆవరణలో శనివారం కౌన్సిలర్లు చాంద్ బాషా, మందడి వాణి, రవుఫ్‌లు మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీ డీఈ ప్రజలకు అందుబాటులో లేకపోవడం, కార్యాలయానికి తరచూ ఆలస్యంగా రావడం, నెలలో 20 రోజులు కూడా విధులకు హాజరు కాకపోవడంపై వారు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు అడిగినా పనులు చేయకపోవడం వల్ల ప్రజా సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయంలో డీఈ నిర్లక్ష్య వైఖరి మున్సిపాలిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా మాట్లాడుతూ "మేం కౌన్సిలర్లు అడిగినా పనులు జరగడం లేదు%ౌ% పేద ప్రజలకు సేవలు ఎలా అందిస్తారు?" అని ప్రశ్నించారు.కౌన్సిలర్లు వెంటనే డీఈ పనితీరుపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మన్యం జిల్లా వైసీపీ పరిశీలకులు శరగడం చిన్న అప్పలనాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి" రీమల గంగాధర్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంటు జిల్లా మాజీ అధ్యక్షులు మన్యం జిల్లా పరిశీలకుడు శరగడం చిన్న అప్పలనాయుడుకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి రీముల గంగాధర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం చిన్న అప్పలనాయుడు ను కలసి బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆ ప్రభుత్వంలో మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పార్టీ పదవులతో కార్యకర్తలకు యువతకు అండగా నిలు స్తూ వైఎస్ఆర్సిపి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా గంగాధర్ కోరారు.

## అనుసూరి,వనుం వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, నవంబర్ 29(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో శనివారం జరిగిన అనుసూరి–వనుం వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో రామానుజుల శేషగిరిరావు,వంటిపల్లి సతీష్,ఎలుగుబంటి సాయిబాబు, ఎలుగుబంటి బూరయ్య, గంధం చంద్రం,లంకే వెంకటరెడ్డి,నార్గని సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కులవ్యతిరేక సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే 135 వ వర్ధంతి.



**యానం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** భరతమాత ముద్దుబిడ్డ బడుగు–బలహీన వర్గాల అశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమా పడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్యస్ఫూర్తి ప్రదాత, మహాత్మా జ్యోతిరావు ఫూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ ఎస్పీ–వరదరాజన్ ఎస్సైలు–పునీత్ రాజ్, శేరు నూకరాజు, మున్సిపల్ కమిషనర్, హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్,విద్యార్థిని– విద్యార్థులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ లక్ష్మణుడు మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే అంటరానితనం–కుల వ్యవస్థ నిర్మూలన –వెనుకబడిన కులాల విద్యకోసం పనిచేసిన మహాత్ముడని,విద్య లేనిదే వికాసం లేదు, వికాసం లేనిదే పురో గతి లేదు,పురోగతి లేనిదే ప్రగతి లేదు,ప్రగతి లేకనే శూద్రులు అతిశూద్రులు అధోగతి పాలయ్యారని, ఇన్నిఅనర్థాలకు మూలం విద్య లేకపోవడమేనని చెప్పిన వ్యక్తి జ్యోతిరావు ఫూలే అని,ఫూలే మరియు అతని భార్య సావిత్రిబాయి ఫూలే ఇద్దరూ భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, జ్యోతిరావు ఫూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే వాడలో బాలికలకోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారని, ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమానహక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఈసంస్థలో అన్ని మతాలు–కులాల ప్రజలు భాగం కావచ్చునని చాటి చెప్పిన మహామనిషి ఫూలే అని, 1888లో మహారాష్ట్ర సామాజిక కార్యకర్త విఠల్‌రావు కృష్ణజీ వందేకర్ ఫూలే కు మహాత్మా అనే గౌరవ బిరుదును ప్రదానం చేశారని రామలక్ష్మణుడు ఈ సందర్భంగా తెలిపారు.

## సాఫ్ట్ బాల్ జాతీయ జట్టుకు జి. వేమవరం స్కూల్ విద్యార్థులు

**నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఈనెల పులివెందులలో జరిగిన అండర్14 సాఫ్ట్ బాల్ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల బాలికల జట్లు ద్వితీయ స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జట్టు విజయం సాధించటంలో కీలకపాత్ర వహించిన జి.వేమవరం పాఠశాల కి చెందిన ఐదుగురు విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. బాలుర భాగం నుండి మద్దింశెట్టి వీర వెంకట బాల ఆదిత్య, కర్రి కాసు వర్మ, బాలికల విభాగం నుండి మందపల్లి ఝాన్సీ శ్రీ, పులుసు గంటి కృష్ణ దీపిక, చింతా రమ్యశ్రీ ఎంపికయ్యారు. వీరు 2026 జనవరి 17 నుండి 21 వరకు ఢిల్లీ లో జరిగే జాతీయ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొంటారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారణాసి సుభద్ర లక్ష్మీ దేవి తెలియజేశారు. జి. వేమవరం పాఠశాల నుంచి ఐదుగురు జాతీయ స్థాయికి క్రీడాకారులను ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ బసవ అప్పారావు, గ్రామ సర్పంచ్ నల్లా సుదర్శన్ రావు, జి. వేమవరం సొసైటీ అధ్యక్షులు పెంట రవి, గుత్తెనదీవి సర్పంచ్ లంకలపల్లి ముని రాజు, గుత్తెనదీవి సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు మద్ది%శీ%శెట్టి పురుషోత్తం, ఎంపీటీసీ 1 లంకలపల్లి దుర్గారాణి జమ్మి, ఎంపీటీసీ 2చోడిశెట్టి జ్యోతి నాయుడు, చోడిశెట్టి బ్రహ్మానందం, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఎంపికైన క్రీడాకారులకు పీడీలు కె. శివ ప్రసాద్, జి. కళావతి, ఏ. రాంప్రసాద్ లకు అభినందనలు తెలియజేశారు.

ఆదివాసీల న్యాయ పోరాటాన్ని అణిచే కుట్రలు ?ప్రకలాపాలు %–% కుంజ శ్రీనుపై దాడి, తప్పుడు కేసులు దారుణం: పీట ప్రసాద్ తీవ్ర ఆగ్రహం రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 29బీ(అఖండ భూమి న్యూస్) అల్లూరి సీతారామరాజు జిల్లా



రాజవొమ్మంగి మండలం ఆదివాసి హక్కులు, జీవన భద్రత కోసం పోరాడుతున్న నాయకులపై నేడు జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటుగా మారుతున్నాయంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. శనివారం రాజవొమ్మంగిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రంపచోడవరం మండలం నర్సాపురం ప్రాంతంలో నల్లరాయి క్వారీల కారణంగా రెండు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. క్వారీల పేలుళ్లవల్ల ఇళ్లు పగిలిపోవడం, ఆస్తి నష్టం కలగడం, భయాందోళనలతో ప్రజలు జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై ఆదివాసి ప్రజలు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శాంతియుతంగా న్యాయం కోసం ఉద్యమం సాగిస్తున్న సమయంలోనే, మైనింగ్ మాఫియా మరియు అధికార యంత్రాంగం కలిసి కుట్రపూరితంగా దాడులు జరిపిస్తున్నాయనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవల ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి కుంజ శ్రీనుపై విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా, దాడికి పాల్పడిన వారిపై కాకుండా బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టడం ఎలాంటి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇది మొత్తం ముందే రచించిన స్క్రిప్ట్ ప్రకారం కొంతమంది అధికారులు, మైనింగ్ దందాదారులు కలిసి అమలు చేస్తున్న కుట్రగా ఆదివాసీ ప్రజానీకం భావిస్తోందని స్పష్టం చేశారు. న్యాయం కోసం గొంతెత్తిన వారిపై కక్షపూరిత దాడులు చేయించడం, తప్పుడు కేసులతో బెదిరింపులకు పాల్పడటం తక్షణమే ఆపాలని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పీట ప్రసాద్ డిమాండ్ చేశారు. అలాగే ప్రజలను రెచ్చగొట్టి పరిస్థితిని ఉద్రిక్తం చేసిన అధికారులపై, ముఖ్యంగా రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ అధికారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన గట్టిగా కోరారు. ఈ సమావేశంలో అన్నిక శ్రీను, కరుణాకర్, విలాస్ తదితర కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## రంగనాథం అప్పలరాజు కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు




**ప్రత్తిపాడు నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో రంగనాథం అప్పలరాజు ఇటీవల కాలంలో మరణించారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించి అప్పలరాజు కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రంగనాథం అబ్బాయి,రామదేవ్ తమ్మరావు అమరాది బాబ్జి పరవాడ అమ్మిరాజు రామదేవు సత్తిబాబు ,తిరుబోతుల మహేష్ ,బొల్లు నాగేశ్వరరావు యాళ్ల ఏసు అంబటి గణేష్ వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మికంగా పర్యటించిన జిల్లా మలేరియా అధికారి శ్రీమతి తులసి



**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రానికి చెందిన భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిని తులసి గారు సందర్శించినారు ఈ సందర్భంగా ల్యాబ్ విజిట్ చేస్తూ రక్తపూతల యొక్క సేకరణ మరియు వాటి యొక్క నిర్ధారణ ఫలితాలను ల్యాబ్ టెక్నీషియన్ అడిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక కేంద్రంలో వస్తున్నటువంటి మలేరియా జ్వర పీడితులను వారి యొక్క యోగక్షేమాలను మరియు వారికి అందుతున్నటువంటి సేవలను ఆరా తీసినారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో ఉన్నటువంటి గోట్లపాడు గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వం ద్వారా అందుతున్నటువంటి సేవా కార్యక్రమాలను మలేరియా భారీ నుంచి కాపాడుకోవడానికి తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను ప్రజలందరికీ వరంగా తెలియపరచాలని మరియు మలేరియా పాజిటివ్ వచ్చిన వెంటనే సామూహిక రక్త పరీక్షలు, నివారణ చర్యలను ప్రజలకు అవగాహన పరిచి గ్రామాలలో ప్రతి ఇంటికివారు దోమతెరలు వాడాలని ప్రజలకు వివరిస్తూ అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వారికి అవగాహన చేయాలని తగు సూచనలు ఇచ్చినారు. ఈ భాగంగా బీంపూలు వసతి గృహాన్ని కూడా సందర్శించినారు ప్రతి వసతి గృహం విద్యార్థుల యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకొని త్వరితగతిన చికిత్స అందించాలని సంబంధిత వైద్య సిబ్బందికి తెలియపరిచారు. వసతి గృహ ప్రధానోపాధ్యాయురాలు లకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత దోమ వల్ల వచ్చు వ్యాధుల పట్ల వివరంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్ యు బి డి సి పి కన్సుండెంట్ శ్రీనివాసరావు గారు సూపర్వైజర్ ద్వారా దొరగారు మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ గల్లూరి రామచంద్ర గారు సిబ్బంది పాల్గొన్నారు

## ఈరోజు బడుగువానిలంక దుర్గమ్మ తీర్థ మహోత్సవం.



**ఆలమూరు, నవంబర్ 29(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం బడుగువానిలంక పంట పొలాల్లో వేంచేసి ఉన్న విజయ దుర్గమ్మ అమ్మ వారి తీర్థ మహోత్సవం ఈరోజు ఆదివారం ఎంతో వైభవంగా జరగనుంది. లంక రైతుల ఆరాధ్య దైవంగా ఈ అమ్మవారిని కొలుస్తారు. ఈ లంక భూముల్లో సాగయ్యే పూల,కూరగాయ, వాణిజ్య పంటలకు ఈ అమ్మవారు అండగా ఉంటారని రైతుల నమ్మకం. అందుకునే ఈ లంకల్లో భూములున్న ఆలమూరు మండలంతో పాటు కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో ఇక్కడికి తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటారు. అలాగే లంక గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ అమ్మవారి తీర్థ మహోత్సవంకు విచ్చేస్తారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆలయ కమిటీ వారు విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలమూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## మాతృ వియోగంతో బాధపడుతున్న నెక్కంటి బుజ్జి ని పరామర్శించిన కర్రి నాగిరెడ్డి, డాక్టర్ చల్లా.



**ఆలమూరు, నవంబర్ 29(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి) మాతృమూర్తి, దివంగత నెక్కంటి రామారావు సతీమణి రామ సీత కమల (84) గత శనివారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు ఇటివల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా,అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర కార్యదర్శి గా నియమించబడిన కర్రి నాగిరెడ్డి,ఆలమూరు గ్రామానికి చెందిన సేవా ప్రతులు,ప్రముఖ పారిశ్రామికవేత్త ,జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావులు శనివారం నెక్కంటి వెంకటరాయుడు(బుజ్జి) కుటుంబాన్నీ కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా భగవంతుడు త్వరగా వారి కుటుంబాన్ని జ్ఞాపకం చేసుకొని ఓదార్పు దయచేయాలని,తల్లి లేని లోటు తీర్చు లాగున, భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సాయిబాబు, చల్లా భూషణం, ఆలమూరు పంచాయతీ వార్డు మెంబర్స్ లంకె వెంకటరెడ్డి, ఎరుకొండ గణేష్, ఎలుగుబంటి బూరయ్య,గంధం చంద్రం,నార్గని సెంథిల్ కుమార్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తుని ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్వాకం ఎక్సెల్ లో గుర్తించి బ్లేడ్ తొలగించిన వైనం





**తుని నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** సర్జరీ కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ యువకుడి కాలిలో సర్జికల్ బ్లేడు మర్చిపోయి కుట్లు వేసేశారు వైద్యులు. ఆపరేషన్ అనంతరం నొప్పి రావడంతో ఎక్స్ రే తీయించగా కాలి లోపల బ్లేడు కనిపించడంతో అంతా అవాక్కయ్యారు..మళ్లీ ఇంకోసారి సర్జరీ చేసి వైద్యులు ఆ బ్లేడు తొలగించారు. తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తుని మండలం ఎస్.అన్నవరం పంచాయతీ రామకృష్ణ నగర్ ప్రాంతానికి చెందిన కొప్పిరెడ్డి చిన్న రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురి కావడంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. అయితే సర్జరీ సమయంలో వేసిన ప్లేట్లకు సంబంధించిన బోల్ట్ ను తీసివేయాలని వైద్యులు సూచించడంతో రెండు రోజుల క్రితం తుని ఏరియా ఆసుపత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నాడు. తుని ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ మహేష్ కుమార్ పదోన్నతి పై కాకినాడ వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రత్తిపాడు నుంచి వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్ ఆధ్వర్యంలో చిన్నాకు ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ పూర్తయిన తర్వాత చిన్నాను వార్డుకు తరలించారు. అయితే కొద్దిపాటి నొప్పి రావడంతో చిన్న ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశాడు. దీంతో వైద్యులు సూచన మేరకు కాలికి మళ్లీ ఎక్స్ రే తీయించారు. ఎక్స్ రేలో కాలు లోపల బ్లేడ్ కనిపించడంతో సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే ఈ విషయం వైద్యులకు తెలియడంతో చిన్నాకు మరోసారి ఆపరేషన్ చేసి ఆ బ్లేడు తొలగించారు. ప్రస్తుతం చిన్న తుని ఏరియా ఆసుపత్రిలోని సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుంటున్నామని, సంబంధిత వైద్యులు, సిబ్బందిని ఆరా తీస్తున్నామని తుని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ తెలిపారు.

## బొజ్జ శ్రీనివాస్ కుటుంబ ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు





**పుల్లల చెరువు నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం గారపెంట గ్రామ %ూ=% కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాసులు ఇంటికి నిన్న అర్ధరాత్రి 12 గంటల తర్వాత గుర్తుతెలియని దుండగులు నిప్పంటించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పుల్లల చెరువు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు గార పెంట బొజ్జ శ్రీనివాస్ నివాసం దగ్గరికి వెళ్లి కుటుంబసభ్యులని పరామర్శించి,ప్రమాదం ఎలా జరిగింది అన్ని విషయాన్ని గురించి అడిగి తెలుసుకున్నాడు. అదృష్టవతము కుటుంబ సభ్యులకి ప్రాణపాయం తప్పిందని కుటుంబ సభ్యుల నుంచి తెలుసుకున్నారు . అనంతరం కుటుంబానికి అండగా నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం బాధితుల కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### కడుపు నొప్పితో బాధపడుతున్న బొజ్జ ముసలయ్యని పరామర్శించిన మండల కన్వీనర్

గారపంట గ్రామం లో బొజ్జ ముసలయ్య (ముని) అనే వ్యక్తి ఇటీవల కడుపునొప్పితో బాధపడుతూ ఇంటిలోనే ఉంటున్న బాధితుడిని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపత్రి చంద్రశేఖర ఆదేశాల మేరకు మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు శుక్రవారం బాధితుడు నివాసం దగ్గరికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల బాధపడుతున్న బాధితుడికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ జానకి రఘు , గారపెంట సర్పంచ్ తాటి శ్రీనివాసులు , పుల్లలచెరువు వైయస్సార్సీపి టౌన్ అధ్యక్షులు కాసిం వలి, నాయకులు కంచర్ల దినేష్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడుతూ ఉపాధ్యాయులే విద్యార్థులైన వేళ



**యర్రగొండపాలెం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభించినట్లు యం ఇ ఓ పి.ఆంజనేయులు తెలిపారు. మొదటిరోజు క్రీడాకార్యక్రమాలలో ఉపాధ్యాయులకు, క్రికెట్ పోటీలు నిర్వహించటం జరిగింది. క్రికెట్ ఆటను ప్రారంభిస్తూ ఎస్సై చౌదయ్య మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత తెలిపే ఉపాధ్యాయులే నేడు విద్యార్థులు గా మారి ఆటలలో పాల్గొనటం అభినందనీయమన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికే గాక మానసికోల్లాసానికి దోహదపడుతాయనీ , ప్రతీ ఒక్కరూ క్రీడలకు కొంత సమయం కేటాయించుకోవాలనీ ఆరోగ్య భారత్ కు దోహద పడాలనీ పిలుపునిచ్చారు. క్రికెట్ లో హెచ్ఎంఎస్, పిడి ల నుండి ఒకరు, ఎస్ జి టి ల నుండి 6, లాంగ్వేజ్ 3, నాన్ లాంగ్వేజ్ 4, చొప్పున మొత్తం 16 మందిని ఎంపికచేసి డివిజన్ స్థాయికి పంపడం జరుగుతుంది అన్నారు . అక్కడ విజేతలు జిల్లా, రాష్ట్ర స్థాయి కి చేరుకుంటారు. అన్ని విభాగాల్లో గెలిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. క్రీడలను ప్రారంభించిన మరో యం ఇ ఓ మల్లూనాయక్ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణం , నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయనీ అందరూ ఆటలు ఆడటం తప్పక అలవాటు చేసుకోవాలనీ పిలుపునిచ్చారు. యస్ ఐ చౌదయ్య ఉపాధ్యాయుల కేరింతల మధ్య క్రికెట్ సిక్స్ కొట్టి ఔరా అనిపించారు , సోమవారం మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు యంఇఓ లు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ బాదరయ్య, కన్వీనర్ శ్రీను ఉపాధ్యాయులు శ్రీనివాస్ శామ్యూల్ శ్యామ్ రాజు తిరుపతి నాయక్ రవి ప్రభాకర్ లు త్రినాథ్,మల్లీశ్వరి, చెన్న కృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 30-11-2025

# ఇంటి నిర్మాణానికి అప్పై చేసుకొనుటకు దరఖాస్తు గడువు పొడిగించాలి

ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి.

దేవనకొండ డిప్యూటీ ఎంపీడీవోకు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం..



**దేవనకొండ నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఇంటి నిర్మాణానికి అప్పై చేసుకొనుటకు దరఖాస్తు గడువును పొడిగించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు తెలిపారు. శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో గోపాల్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు గడువు ఈనెల 30 తో ముగియనుండడంతో చాలామంది అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు అర్హులైన పేదలకు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలన్నారు. ప్రస్తుతం సిమెంటు, ఇసుక, కడ్డీ తదితర వస్తువులు అధిక ధరలకు చేరడం వలన లబ్ధిదారులు ఒక లక్ష యాభై తొమ్మిది వేల రూపాయలతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోలేరు కనుక పెరుగుతున్న అధిక ధరల కారణంగా నిర్మాణ వ్యయాన్ని పెంచాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అటువంటి నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని 5 లక్షల నిర్మాణ వ్యయంతో ప్రభుత్వ గృహము మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుల, ఆదాయ, పొజిషన్ సర్టిఫికేట్ తదితర ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఆలస్యం కావడం వలన చాలామంది నిరుపేదలు దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనుక ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణానికి కేటాయించిన దరఖాస్తు గడువును పొడిగించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు కండప్ప, శేఖర్, వీరాంజనేయులు, కృష్ణ, మద్దిలేటి, మధు, రంగన్న,

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలి



మండల సమావేశంలో ఎంపీపీ రమేష్ బాబు.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు కోట్ల రూపాయలను వెచ్చించి భోజన, ఇతర సౌకర్యాలను సక్రమంగా అమలు చేసేందుకు ఆదేశిస్తే ఆశ్రమ పాఠశాలలో వీటి నిర్వహణ లోప భూయిష్టంగా అమలు చేయటం పట్ల, భాధ్యత రహితంగా వ్యవహరించటం పై మండలాధ్యక్షులు బదుగు రమేష్ బాబు అధికార్లపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల స్థాయి విద్యా శాఖ అధికారులు విధిగా ఆశ్రమ పాఠశాలలో పర్యటించి తనిఖీలు నిర్వహించటంతో పాటు మెనూ సక్రమంగా అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. కొయ్యూరు మండల సర్వ సభ్య సమావేశం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షులు రమేష్ బాబు అధ్యక్షతన వాడీ వేడిగా జరిగింది. ఈ సమావేశానికి ముందుగా దివంగత జడ్పీటిసి వైసిపి సీనియర్ నాయకుడు వారా నూకరాజు మృతి పట్ల సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పలువురు అధికార్లు ఆయన కు శ్రద్ధాంజలీ ఘట్టించి ఆయన చిత్ర పటానికి పూలా మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు దశాబ్దాల కాలంగా రాజకీయంగా ఎదిగి ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కార దిశగా పనిచేసే నూకరాజు మృతి పట్ల ఆ కుటుంబానికి సభలో పాల్గొన్న వారంతా సంతాపం ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డౌనూరు ఎంపీటీసీ బిడిజాన అప్పారావు మాట్లాడుతూ మండల పరిధిలో అన్నీ మారుమూల గ్రామాలతో సైతం వీధి, వీధికీ మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా నిర్వహించి అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని, వీటిని తక్షణమే రద్దు చేయించాలంటూ ఎంపీటీసీ అప్పారావు డిమాండ్ చేశారు. ఆయన పిర్యాదు పై స్థానిక ఎస్ ఐ లు స్పందిస్తూ బెల్ట్ షాపులు అక్రమ నిర్వహణ పై సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో పెరిగిపోతున్న ' నాటు సారా తయారీ, విక్రయాలపై స్థానిక ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించి వాటిని నివారించేందుకు తోడ్పడాలని కొయ్యూరు, మంప ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శంకరరావు లు కోరారు. కొండగోకిరీ లో ఒక గిరిజనేతర మహిళా ఎక్కడ నుండో వచ్చి కొన్నాళ్ళు ఈ గ్రామంలో తాత్కాలికంగా ఉండి వెళ్ళిపోయానని చెప్పి తీరా మేం ఆశ్రయం ఇచ్చిన ఇళ్లు తనదేనంటూ గ్రామస్తులందరి పై గోడవలు పెడుతూ ఉందని ఆ మహిళ పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రేగటి మిసిలినాయు డు సభలో పిర్యాదు చేశారు ఇంకా ఈ సమావేశంలో అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు సమీక్షించారు. హై వే రోడ్ల పై చాలా గ్రామాల్లో పశువులను అన్నీ వేళల్లో వదిలేస్తున్నారని అలాంటి వాటి వల్ల తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయా పశువుల రైతులు వాటిని కటుదిట్టం చేసుకోవాలని లేని పక్షంలో అలాంటి రైతులను గుర్తించి కేసులు నమోదు చేయటం తప్పదని ఎస్ ఐ నరేంద్ర వర్మ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జీవిడి ప్రసాద్, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ ఏం ఈ ఓ లు రాంబాబు, ఏ టి డబ్యూ ఓ క్రాంతి కుమార్, డి టి కుమారస్వామి, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు ఇంజినీరింగ్ అధికార్లు రామకృష్ణ, ఏ ఈ నాగేశ్వరావు, హౌసింగ్ అధికారి గోవిందరావు మరియూ ఏ ఈ,సచివాలయం కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన దిశగా గట్టి అడుగులు

# గోపవరంలో ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన స్టేట్ టీం అధికారులు

**గోపవరం, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమం గోపవరం ప్రాంతంలో జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈనెల 17 తేదీ నుంచి 30 తేదీ వరకు నిర్వహిస్తున్న కుష్టువ్యాధి గుర్తింపు ఇంటింటి సర్వేను శనివారం రాష్ట్ర స్థాయి శాంపిల్ సర్వే అధికారులు ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేట్ శాంపిల్ సర్వే అధికారి డాక్టర్ ఉషారాణి తమ బృందంతో కలిసి గోపవరం పట్టణ పరిధిలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే తోట్టి గారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న సర్వే తీరు, వైద్య సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించిన జిల్లా అధికారి ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు-ఎయిడ్స్-టీబీ అధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ, కుష్టు వ్యాధి ప్రారంభ దశలో చర్మంపై స్పర్శ లేకుండా కనిపించే తెల్ల మచ్చలు లేదా పొడలు, చేతులు కాళ్ల వేళ్లలో మొద్దుబారుదనం, తిమ్మిర్లు, కొంతమందిలో ముఖం లేదా చెవితమ్మెలపై గడ్డలు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఈ వ్యాధి మైకోబాక్టీరియమ్ లేప్రే అనే సూక్ష్మ క్రిమి కారణంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో ఎక్కువగా ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రిమి చర్మం, నరాలను తీవ్రంగా దెబ్బతీసి అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. తొలి దశలోనే చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం కుష్టు వ్యాధి లక్షణాలను మొదటి దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని, అలాగే అంగవైకల్యాన్ని కూడా అడ్డుకోవచ్చని డాక్టర్ రవిబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించి, జీరో కేసులు నమోదు చేయడం లక్ష్యంగా ప్రతి ఇంటింటికి వెళ్లి అనుమానిత కేసులను గుర్తించి, ఆరోగ్య కార్యకర్తల ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు పూర్తిగా ఉచితంగా లభ్యమవుతాయని స్పష్టం చేశారు. ప్రజలు భయపడకుండా ముందుకొచ్చి పరీక్షలు చేయించుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.








**ఆరోగ్య సిబ్బందికి అభినందనలు**

ఈ తనిఖీ కార్యక్రమంలో శాంపిల్ సర్వే టీం డిప్యూటీ పారామెడికల్ అధికారులు రామకృష్ణ, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, అశోక్ కుమార్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ విక్టర్ మనోహర్, బద్వేల్ సెక్టార్ డీపీఎంఒ శంభు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని స్టేట్ టీం అధికారులు అభినందించారు.

# సాంస్కృతిక పునర్జీవనంతోనే ఆదివాసి చట్టాల పరిరక్షణ

# సాధ్యం రంపచోడవరం వేదికగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ కీలక పిలుపు



**రంపచోడవరం, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా సాంస్కృతిక పునర్జీవనంతోనే ఆదివాసుల హక్కులు, చట్టాలు, సంప్రదాయాలు సురక్షితంగా నిలబడతాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడి మురళి స్పష్టంచేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ వలస గ్రామంలో నిర్వహించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో ఆదివాసులకు కల్పించిన ఐదో షెడ్యూల్ ఒక మినీ భారత రాజ్యాంగమేనని, అందులో పొందుపరిచిన హక్కులు, చట్టాలపై ఆదివాసీలు అవగాహన పెంచుకుని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల్లో నివసించే ఆదిమ తెగలు అత్యంత ప్రత్యేకమైన సాంస్కృతిక జీవన విధానాన్ని పాటిస్తాయని చెప్పారు. భూమి, అడవి, నీరు, నిప్పు, ఆకాశం వంటి ప్రకృతి మూలకాల్ని దేవతలుగా భావిస్తూ జీవించే ఆదివాసి తత్వమే మానవాళికి భవిష్యత్ మార్గదర్శకమని అన్నారు. తమ పూర్వీకులు అందించిన జ్ఞానంతో ప్రకృతితో సమన్వయం చేసుకుంటూ జీవించడం ఆదివాసీ జీవన విధానానికి ప్రధాన గుర్తింపని వివరించారు.

**ఆదిమ తెగల పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి**

ఆదివాసీ సమాజంలో గర్భధారణ నుంచి మరణం వరకు జరిగే ప్రతి సంస్కారంలోనూ, అలాగే భూమి పండుగ, పచ్చ పండుగ, తాడిచెట్ల పండుగ, మామిడి, ఇప్ప చెట్ల పండుగలా ప్రకృతి ఆధారిత ఉత్సవాల్లోనూ పూజారుల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు.

కోయ, కొండరెడ్డి, నాయకుడు, సవర, భగత, కుయి కొందు మొదలైన తెగలలో పూజారులు సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు. కావున ఆదిమ తెగల పూజారులకు నెలకు రూ.10,000 గౌరవ వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదిమ తెగలకు ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలి షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదిమ తెగల విద్యార్థులకు తమ మాతృభాషలో బోధన జరగడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. అలా చేసినపుడే విద్యార్థుల్లో సృజనాత్మకత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే షెడ్యూల్ ప్రాంతాల్లో చదువుకున్న ఆదివాసీ యువతీ యువకులకు చదువు పూర్తైన వెంటనే ఉద్యోగ భద్రత కల్పించే ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

**రంపచోడవరం డివిజన్‌లో కోతుల బెడదపై అత్యవసర చర్యలు తీసుకోవాలి**

రంపచోడవరం రెవిన్యూ డివిజన్ పరిధిలోని అటవీ మండలాల్లో మైదాన ప్రాంతాల నుంచి కోతులను తీసుకువచ్చి వదిలివేయడం వల్ల ఆదివాసీ రైతుల పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న, వరి, జొన్నతో పాటు ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా నాశనమవుతుండటంతో రైతుల ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అలాగే అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు జాతీయ ఉపాధి హామీ పథకం పనులు కల్పించకపోవడంతో వలసలు పెరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

**పోలవరం (రంపచోడవరం) జిల్లాను ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**

షెడ్యూల్ తెగల పీసా చట్టాన్ని గౌరవిస్తూ, ఆదివాసీ మనోభావాలకు అనుగుణంగా పరిపాలనా సౌలభ్యం కోసం పోలవరం (రంపచోడవరం) జిల్లాను ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషతో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదివాసీ ఉద్యమ అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు మడకం శ్రీను, మడకం గణేష్, మడివి మహేష్, మడకం రాజు తదితరులు పాల్గొని ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# వెల్లంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంఏర్పాటు చేసేందుకు పరిశీలించిన తాసిల్దారు కృష్ణమోహన్



**త్రిపురాంతకం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలల్లో మండల రెవిన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా తనిఖీ చెయ్యడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం దృష్ట్యా వెల్లంపల్లి, విశ్వనాధపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సిబ్బంది నియమించారా లేదా, కాటా,బస్తాలు మరియు అవసరం అయినా సామాన్లు ఉన్నాయా లేదా అని వివరాలు తెలుసుకొని ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల రెవిన్యూ అధికారి మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలో సొసైటీ, ట్యూబకో గ్రోయర్స్ కు కొనుగోలు కేంద్రాలు అప్పచెప్పడం జరిగింది అని, గోనే సంచులు, హమాలీ లు, ట్రాన్స్పోర్ట్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ దిత్వ తూఫాన్ దృష్ట రైతులు అప్రమత్తం గా ఉండాలి అని తెలపటం జరిగింది. రైతులు డిసెంబర్ 5 తారీకు వరుకు పంట కోత వాయిదా వేసుకోవాలి అని తెలిపారు.

# మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలిచిన విద్యార్థులు డివిజన్ పరిధి పోటీల్లో కి ఎంపిక.



**కొయ్యూరు, అల్లూరి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ స్టోర్స్ కొయ్యూరు మండల పరిధిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులను డివిజనల్ స్థాయిలో జరుగు క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్టు మండల విద్యశాఖాధికారి ఎల్. రాంబాబు, ఏటిడబ్యూఓ క్రాంతి కుమార్ లు తెలిపారు. కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ లో శనివారం ఏం ఈ ఓ రాంబాబు, ఏటిడభ్యు ఓ క్రాంతి కుమార్, పి డి అంబటి నూకరాజు ఆధ్వర్యంలో ఈ ఏ పి ఎడ్యుకేష్నల్ డిపార్ట్మెంట్ స్టోర్స్ ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను మండలంలో ఉన్న ఆరు క్లస్టర్ల లో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు అంతా స్థానిక సి హెచ్ స్కూల్ కొయ్యూరు బాయ్స్ ఒన్ క్రీడా ప్రాంగణం లో పాల్గొని ఈ పోటీల్లో క్రికెట్ ఆడారు. ఈ పోటీల్లో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు తిరిగి డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నట్లు స్థానిక పి డి అంబటి నూకరాజు తెలిపారు.

# చమ్మ చింత గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించిన నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ




**అనకాపల్లి జిల్లా నాపవరం మండలం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చమ్మచింత గ్రామంలో శనివారం నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నూతన చట్టాల గురించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు గంజాయి వద్దు బ్రో వంటి సామాజిక సందేశాలు వివరించారు అలాగే రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత ముఖ్యంగా హెల్మెట్ వాడకంపై ప్రజలకు వివరిస్తూ గంజాయి అక్రమ రవాణా నిల్వ అమ్మకాలు చేసే వ్యక్తులపై 20 సంవత్సరములు వరకు జైలు శిక్షలు మరియు పీడీ యాక్ట్ కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా నాతవరం పోలీసు స్టేషన్ పరిధిలో ఓవర్ లోడు లారీలు ఆటోలు మరియు అతివేగంగా వెళ్లిన బైక్లపై మొత్తం 21 కేసులు నమోదు చేసి కోర్టుకి పెట్టి ఫైన్ వేయించడం అయిందని అదేవిధంగా గత వారంలో హెల్మెంట్ లేకుండా ప్రయాణించిన వారు ట్రిపుల్ డ్రైవింగ్ చేసినవారు మొదలైన వారిపై మొత్తం 123 ఎం.వి ఈ చలాన్స్ విధించినట్లు తెలియజేశారు డిసెంబర్ మొదటి వారంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నియమాలు అతిక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ స్వామి అమ్మవార్ల అన్నప్రసాద వితరణకు విరాళం



**శ్రీశైలం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంశ్రీ స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు విరాళం అందజేసిన డి.రామదీక్షితులు,కృష్ణా జిల్లావారుఅన్నప్రసాద వితరణపథకానికివిరాళం రూ.1,00,000/-లనుఅందజేశారు. ఈమొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాదుకుఅందజేయడం జరిగింది.దాతకుతగురశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**చెరుకుపల్లి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని , రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు . చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు నాదెండ్ల మనోహర్.రాష్ట్ర వ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలనేది ప్రభుత్వం లక్ష్యమని , ఇప్పటికే 11లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి, 2300 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల లోపే రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. 75 కిలోల ధాన్యాన్ని 1792 రూపాయలకు ప్రభుత్వం మద్దతు దరగా ప్రకటించటం జరిగిందని తెలిపారు. బాపట్ల జిల్లాల్లో 2 లక్షలకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. సాంకేతికంగా చిన్న చిన్న సమస్యలున్నపటికీ వెంటనే సరిచేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 41వేల పాఠశాలలు, వసతి గృహాలకు ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,జాయింట్ కలెక్టర్ భావన, ఆర్డీఓ రామలక్ష్మి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు , రేపల్లె నియోజవర్గ జనసేన ఇంచార్జ్ మతి భాస్కర్ రావు పలువురు అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర శనివారం విశాఖపట్నం విమానాశ్రయంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు అల్లాడు సురేష్ పంచాడ హరినాథ్ మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 30-11-2025

# సర్పంచుగా అవకాశం కల్పిస్తే, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తా....

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమగోని హేమలత సంతోష్ హామీ....



**ఆలేరు నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** సర్పంచ్ ఎన్నికలో తనకు సర్పంచుగా అవకాశం కల్పిస్తే, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన భీమగోని హేమలత సంతోష్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆమె పలు వార్డులలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగేందుకు ప్రణాళిక రచించానని చెప్పారు. ప్రజలు తనకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్లా ఐలయ్యకు బహుమతిగా ఇచ్చేందుకు సహకరించాలని కోరారు....

# ప్రమాదం అంచులో ఉన్న ఎస్వీ లిక్కర్ మార్టును తొలగించాలి



**భువనగిరి నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల జగదేవ్పూర్ చౌరస్తా వద్దగల ఎస్వి లిక్కర్ మార్ట్ వైన్ షాపును తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్కడి మద్యం షాపులో తాగి ఒక్కసారి రోడ్డుపైకి మద్యం ప్రియులు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. గతంలో జరిగిన ప్రమాదంలో చాలామంది ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అక్కడికి మద్యం షాప్ వల్ల అనేక ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. పక్కనే హాస్పిటల్ కు వచ్చే రోగులు, బంధువులతో పాటు నిత్యం వేలాది మంది వాహనదారులు ప్రయాణిస్తుంటారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం షాపును తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.....

# తల్లి మరణంతో ఆత్మహత్య చేసుకున్న కుమారుడు



**సిరిసిల్ల నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అభిలాష్ (34) తన తల్లి మంచికట్ల లలిత 56 తో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె మానసిక స్థితి బాగా లేక నదిలో దూకి మరణించారు. గురువారం నాడు విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి తన తల్లి కనిపించకపోవడంతో అభిలాష్ తీవ్ర మనో ఆవేదనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం నాడు ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని మానేరు నదిలో లభించిన మహిళా మృతదేహం తన తల్లిదండ్రులను గుర్తించిన అభిలాష్ తీవ్ర మనస్థాపానికి గురై బంధువుల ముందే మానేరు నదిలో దూకారు. ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది దాదాపు రెండు గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం అభిలాష్ మృతదేహాన్ని బయటకు తీశారు. తల్లి కొడుకుల మరణం ప్రజలను కన్నీటి పర్యం చేసింది....

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసే అభ్యర్థిని ఎన్నుకోండి




**ఆలేరు నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసే అభ్యర్థిని గెలిపించుకొని గ్రామాల మౌలిక అభివృద్ధి కోసం ప్రజలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఎన్నికల్లో డబ్బు, మద్యం పెట్టుబడిగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తున్నారు. వీరు తమ పెట్టుబడిగా పెట్టిన డబ్బు, మద్యాన్నికి పెట్టిన డబ్బులను తిరిగి సంపాదించుకోవడం కోసం కృషి చేస్తారనేది మనందరికీ తెలిసిన నగ్నసత్యం. సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నికైన అనంతరం ఇతర ప్రాంతాలలో నివాసం ఏర్పరచుకొని, ప్రోటోకాల్ కోసం పోటీ చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. నిరంతరం ప్రజల కోసం పనిచేసే వారికి డబ్బు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులు ఓడిన, గెలిచినా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టసుఖాలలో భాగస్వాములు అవుతున్న విషయం మనందరికీ తెలిసిందే. గ్రామాల మౌలిక అభివృద్ధి కోసం గ్రామాలపై పట్టు కలిగిన నాయకులను గెలిపించుకొని, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన ప్రస్తుత సమయంలో యువత కుల, మత, ప్రాంతీయ భేదాలకు లొంగకుండా, ప్రజల కోసం పనిచేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసి, మద్యం, డబ్బులకు తమ విలువైన ఓటును తాకట్టు పెట్టకుండా ప్రజలను చైతన్యమంతం చేయాల్సిన అవసరం ఉంది. యువత రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం సమైక్యంగా ముందుకు రావలసిన ప్రస్తుత సమయాన్ని అందిపుచ్చుకొని, గ్రామాల అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగుదాం.

# కెసిఆర్ పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం


కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన జగదీశ్వర్ రెడ్డి....



**భువనగిరి నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** అనేక సంవత్సరాల తెలంగాణ వాదుల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసీఆర్ చేసిన పోరాటం, కృషి చరిత్రలో నిలిచిపోతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రాజకీయ పార్టీలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ఎన్నికల అస్త్రంగా మలుచుకొని అధికారం చేపట్టి, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను ఏకం చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేసిన కెసిఆర్ పోరాట ఫలితమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. కెసిఆర్ పోరాటంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో మోసాలకు పాల్పడుతుందని ధ్వజమెత్తా. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, ఆలేరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలన్నిటిని కైవసం చేసుకోవాలి

పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేసిన ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల స్థానాలన్నిటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేల పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో పార్టీ తరఫున జరిగిన నామినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానాలను కైవసం చేసుకుని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అందించే దీవెనగా ముఖ్యమంత్రి కి బహుమానంగా అందించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నీ వైఖరి మార్చుకో

-కాంగ్రెస్ డిసిసి అధ్యక్షునిగా పొన్న కైలాస్ ను కొనసాగించాలి..

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయం చేయాలి..

-హెచ్చరించిన బిజ్జు దత్తాద్రి- తాజా మాజీ కౌన్సిలర్ బండారి ప్రసాద్..

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -మహేష్ కుమార్ గౌడ్ లు న్యాయం చేయాలి..

-పద్మశాలీలను అణగదొక్కితే అగ్నిగుండమే..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్,పద్మశాలి ముద్దుబిడ్డ కైలాస్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన పొన్న కైలాస్ ను కొనసాగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు న్యాయం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి, తాజా మాజీ కౌన్సిలర్ బండారి ప్రసాదులు హెచ్చరించారు. ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో శనివారం బిజ్జు దత్తాద్రి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం దత్తాద్రి, తాజా మాజీ కౌన్సిలర్ బండారి ప్రసాద్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కలిసి పద్మశాలి బిడ్డ కైలాస్ నేతకు డిసిసి అధ్యక్షుడిగా నియమించి న్యాయం చేస్తే ఈ నియామకానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యతిరేకిస్తూ తొలగించాలని ముఖ్యమంత్రి కి లేఖ రాయడాన్ని వారు ఖండించారు. పద్మశాలీల నాయకుడిగా ఎదుగుతున్న కైలాస్ ను మంత్రి వ్యతిరేకించడం సరికాదన్నారు. కైలాస్ ను తొలగించాలని మంత్రి చూడడం పద్మశాలిలను అణగదొక్కాలని ప్రయత్నించడమే అన్నారు. దీనిని పద్మశాలి కులస్తులందరూ వ్యతిరేకిస్తున్నామన్నారు. కైలాస్ ను డిసిసి అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే తామంతా ఐకమత్యమై వ్యతిరేకిస్తామన్నారు. రాజకీయంగా పద్మశాలిలను అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో పద్మశాలిలు మండలాలు, జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్, ఆర్మూరు మండల అధ్యక్షుడు బొడ్డు గంగాధర్, చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు చిట్ల యగ్నేష్, పద్మశాలి హాస్టల్ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల విజయసారథి, మాజీ కౌన్సిలర్ బండారి ప్రసాద్, రెండవ తర్ప అధ్యక్షుడు గుద్దేటి రాము, మాజీ అధ్యక్షుడు అంబల్ల శ్రీనివాస్, నియోజకవర్గ కోశాధికారి చెలిమెల రాజేందర్, 9వ తర్ప పద్మశాలి సంఘం అధ్యక్షుడు పద్మయ్య, తిరుమల కాలనీ సంఘం కార్యదర్శి సదాశివ్, సాయి పండిత్, మ్యాకల దినేష్ పాల్గొన్నారు.

# కిష్టయ్య స్మారక విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి



ముదిరాజ్ మహాసభ డిమాండ్...

**భువనగిరి నవంబర్ 29.(అఖండభూమి న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలోదిన పోలీసు కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1న నిర్వహించే పోలీసు కిష్టయ్య సంస్మరణ దినం సందర్భంగా ముద్రించిన గోడప్రతులను తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, నాయకులు పెంట నరసింహా, పిట్టబోయిన గోపాల్ లు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దీక్ష సందర్భంగా కేసీఆర్ను అరెస్టు చేయడంతో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని ఆందోళన చెందిన పోలీసు కిష్టయ్య తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని ఆత్మబలి దానం చేశారని గుర్తు చేశారు. కిష్టయ్య ముదిరాజ్ ఆత్మ బలిదానంతో ఉద్యమం మరింత ఉవ్వెత్తున ఎగిసపడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది ఉద్యమ బాట పట్టారని చెప్పారు. డిసెంబర్ ఒకటిన గ్రామ, మండల, జిల్లా కేంద్రాలలో అమరవీరుల స్థూపాల వద్ద పోలీసు కిష్టయ్య సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోలీసు కిష్టయ్య త్యాగాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు హైదరాబాదులోని ట్యాంక్ బండి పై పోలీసు కిష్టయ్య స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు కుక్కదుగు సోమయ్య, సాధు విజయ్, గొర్రెంకల శివకుమార్, ఎనబోయిన జహంగీర్, ఉడుత భాస్కర్, మాటూరి అశోక్, పిట్టల బాలరాజు, దిడ్డికది భగత్, కమ్మ వెంకటేష్, బోయిని బాలయ్య, షాగంటి నరసింహ, గుర్రాల మల్లేష్, యాట కుమార్, మౌటం రవి, గుర్రాల శివ నాగేందర్, కనక బాలరాజు, పెంటబోయిన నాగరాజు, గుర్రాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

# ప్రశంసలే తప్ప మెరుగైన జీవనానికి కృషిచేసిన ప్రజాప్రతినిధులు లేకపాయె



**ఆలేరు నవంబర్ 29. (అఖండభూమి న్యూస్):** భారతీయ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి చరిత్ర సృష్టించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం పారిశుద్ధ్య కార్మికులకు మెరుగైన జీవన విధానానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. సమాజం నిద్రలేవక ముందే పారిశుద్ధ్య కార్మికులు తమ పనిని ప్రారంభించి, సూర్యోదయానికి ముందే మన వీధులను శుభ్రం చేసి, చెత్తను వేరు చేస్తారు. ప్రతి ప్రాంతాన్ని శుభ్రమైన శుభోదయానికి సిద్ధం చేసే పారిశుద్ధ్య కార్మికుల జీవితాలలో మాత్రం ఎలాంటి మార్పు రాకుండా పాలక ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు కుట్రలు చేస్తున్నారు అనడంలో ఎలాంటి అనుమానం లేదు. నేటికీ రెండు, మూడు వేల రూపాయలకు సైతం అనేకచోట్ల పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తుండడం బాధాకరం. తడి చెత్త, పొడి చెత్త, ఆహార ముక్కలు, ప్లాస్టిక్ వస్తువులు, డైపర్లు, ఇతర హానికరమైన పదార్థాలను. మనం విసిరేసే ప్రతి పదార్థాన్ని వారు సేకరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అనారోగ్యాలు కలగకుండా చేస్తూ, తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం సేవలు చేస్తున్న వీరికి కనీస చట్టబద్ధత కలిగిన కార్మిక హక్కులు, మెరుగైన వేతనాలు చెల్లించకుండా పాదాలు కడిగి, ప్రచారం చేస్తే పాలకుల పాపాలు పోతాయి. వారి జీవనశైలిలో మార్పులు తీసుకువచ్చేందుకు పాలక ప్రభుత్వాలు, పాలకులు ఎందుకు ముందుకు రావడం లేదో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనేక సంవత్సరాలుగా తమ సమస్యల పరిష్కారం కోసం పాలకుల దృష్టికి తీసుకువెళ్లిన, తాత్కాలిక హామీలతో వారిని మోసం చేయడం తప్ప వారి జీవనశైలిలో మార్పు తీసుకువచ్చేందుకు ఎందుకు కృషి చేయడం లేదు. ధనిక రాష్ట్రం అని గొప్పలు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచేందుకు చూపిన చొరవ పారిశుద్ధ్య కార్మికుల పట్ల ఎందుకు చూపకుండా నిర్లక్ష్యం వహించారో నేటికీ మిలియన్ టన్నుల ప్రశ్న గానే మిగులుతుంది. సేకరించిన వ్యర్థపదార్థాల నుండి వేడి, దుమ్ము, దుర్వాసన, ట్రాఫిక్ లో నిలబడి ఉన్నప్పుడు వారికి మనం ఇచ్చే గౌరవం ఏమిటి. సందర్భాలలో వారిని కఠినమైన మాటలతోఅనేకమంది అగౌరవపరిచినప్పటికీ ప్రజల ప్రాణాలే తమకు ముఖ్యం అని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనిది. వారు చేసే ఉద్యోగం పెద్దది అయినప్పటికీ వేతనం మాత్రం చిన్నగా ఉండడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకుంటారో పాలక ప్రభుత్వాలు కళ్ళు తెరిచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారిని మనకు వీలైనప్పుడు మనకు చేతనైనంత మర్యాద చేయడం ముఖ్యం. వారిని చిరునవ్వుతో పలకరించి, బయట వ్యర్థాలను వేయకుండా చూడడం, డబ్బాలను ఉపయోగించి, వారిని మనం గౌరవించడం ద్వారా పాలక ప్రభుత్వాల కళ్ళు తెరిచేందుకు ముందుకు రావాలి. అది మనందరి బాధ్యతగా సంఘటితంగా ముందుకు సాగుదాం.....

# ఒక్కసారి ఆశీర్వదించండి.... అభివృద్ధి పరుగులు పెట్టిస్తా...

చింతకుంట తండా సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన పాత్లావత్ శారద



**షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** జిల్లెడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సర్పంచ్ పదవికి పాత్లావత్ శారద అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. శారద తో పాటు ఆమె కుమారుడు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ కూడా నామినేషన్ ప్రక్రియలో పాల్గొని మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలు అనంతరం శారద మాట్లాడుతూ...గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవే మా లక్ష్యం. చింతకుంట తండా గ్రామపంచాయతీ, మెట్టుగడ్డ తాండ , గోలబండ తండా వేపకుచ్చ తాండ సంపూర్ణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని చెప్పారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని వివరించారు. చింతకుంటలో నామినేషన్ దాఖలు సందర్భంగా ఉత్సాహం నెలకొంది. ప్రజల ఆశలు అభీష్టాలకు నిలువెత్తు ప్రతినిధిగా నిలుస్తామన్న నమ్మకంతో పాత్లావత్ శారద ముందుకు సాగుతున్నారు.గ్రామ అభివృద్ధికి తాము ఓటుతో పాలుపంచుకుంటామని గ్రామస్థులు బారీగా మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...యువత, మహిళలు, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేలా గ్రామ పాలన ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసం పని చేసే నిక్కసైన అభ్యర్థి శారద అభ్యర్థి అని ఆశాభావం వ్యక్తం చేశారు.నామినేషన్ దాఖలు సమయంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానిక నాయకులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.జిల్లెడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సర్పంచ్ పదవికి పాత్లావత్ శారద అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. శారద తో పాటు ఆమె కుమారుడు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ కూడా నామినేషన్ ప్రక్రియలో పాల్గొని మద్దతు తెలిపారు.నామినేషన్ దాఖలు అనంతరం శారద మాట్లాడుతూ...గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవే మా లక్ష్యం. చింతకుంట తండా గ్రామపంచాయతీ, మెట్టుగడ్డ తాండ , గోలబండ తండా వేపకుచ్చ తాండ సంపూర్ణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని చెప్పారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని వివరించారు. చింతకుంటలో నామినేషన్ దాఖలు సందర్భంగా ఉత్సాహం నెలకొంది. ప్రజల ఆశలు అభీష్టాలకు నిలువెత్తు ప్రతినిధిగా నిలుస్తామన్న నమ్మకంతో పాత్లావత్ శారద ముందుకు సాగుతున్నారు.గ్రామ అభివృద్ధికి తాము ఓటుతో పాలుపంచుకుంటామని గ్రామస్థులు బారీగా మద్దతు తెలుపుతున్నారని స్పష్టం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...యువత, మహిళలు, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేలా గ్రామ పాలన ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసం పని చేసే నిక్కసైన అభ్యర్థి శారద అభ్యర్థి అని ఆశాభావం వ్యక్తం చేశారు.నామినేషన్ దాఖలు సమయంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానిక నాయకులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మరో అవినీతి ప్రభుత్వ అధికారికి పొంచి ఉన్న ముప్పు

-60 వేలు ముట్ట చెప్పిన న్యాయం చేయలేదనే మనస్థాపంతో..

-ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండల కేంద్రంలో కొందరు ప్రభుత్వ అధికారులు అవినీతికి అలవాటు పడి మొత్తం ప్రభుత్వ అధికారులకు మచ్చ తీసుకొస్తున్నారు. లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న అధికారుల్లో మార్పు రావడం లేదు. గతంలో రెవెన్యూ శాఖలో ఆర్డీవో ఏసీబీకి పట్టుబడగా సంవత్సర కాలంలో పంచాయతీరాజ్ శాఖ, రోడ్డు రవాణా శాఖ, మున్సిపల్ శాఖల అధికారులు పట్టుబడ్డారు. ఒక్కసారి ప్రభుత్వ అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడితే రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్లు ఉండవు, సర్వీస్ బుక్ లో రీమార్క్, ప్రభుత్వ అధికారుల్లో మాయని మచ్చ పడిపోతుంది. అయినా అధికారులు వెనక్కి తగ్గట్లేదు. అవినీతి అధికారులతో ప్రజలు విసిగిపోయి ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్నారు. గత గురువారం మున్సిపల్ కమిషనర్ ఘటన మరవకముందే మరో బాధితుడు అవినీతి ప్రభుత్వ అధికారిపై ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తను ఒక అవసరం నిమిత్తం పెద్ద మొత్తంలో 60 వేలు ముట్ట చెప్పిన ఆ అధికారి తనకు న్యాయం చేయలేదని మనస్థాపానికి గురై ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు సమాచారం. ఈసారి ఏ శాఖపై ఏసీబీ అధికారులు దాడులు ఎవరు బలవుతారోనని అవినీతి అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం








**వెల్దుర్తి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి శ్రీ విద్యానికేతన్ స్కూల్ నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టీఓ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటిని నివారించే విధానాలు వివరించారు. రోడ్డు రూల్స్ గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూపించారు. 1956లో మోటార్ వాహన చట్టం ఎలా వచ్చిందో, ఆ తరువాత వచ్చిన సవరణల గురించి విద్యార్థులకు వివరించారు. తాజా మోటార్ వాహన సవరణల్లో ఉన్న ముఖ్యమైన మార్పులను కూడా తెలియజేశారు. అలాగే ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేసే వారికి రక్షణ కల్పించే గుడ్ సమారిటన్ చట్టం గురించి విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా ఐరిస్ ప్రాజెక్ట్ పై కూడా వివరించారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు తరగతుల వారీగా పాల్గొన్నారు.

# అసెంబ్లీలో గాయత్రి ప్రతిభ అద్భుతం టి.బలరాం గౌడ్

**మాక్ అసెంబ్లీలో వెలుగొందిన 'గాయత్రి'కిఘనంగా సన్మానం, విద్యార్థిని గాయత్రి పై ప్రశంసలు కురిపించిన తెదేపా నాయకులు, అధికారులు**





**వెల్దుర్తి నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థిని గాయత్రి ప్రతిభ అద్భుతంగ కనపరచి ఆమెలో కనిపించిన సమర్థత, ఆత్మవిశ్వాసం యువతకు ఆదర్శం" అని టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాం గౌడ్ ప్రశంసించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని గాయత్రిని శనివారం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో టిడిపి మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పదివేల రూపాయల నగదు బహుమతి, శాంతి సందేశాన్ని ప్రతిబింబించే గౌతమ బుద్ధుని విగ్రహం అందజేశారు.అలాగే తెదేపా నాయకులు రామలకోట రామకృష్ణ ఆచారి 2500 రూపాయలు నగదు బహుమతిని అందించారు.ముందుగా వారు మాట్లాడుతూ శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచిన గాయత్రి సమకాలీన సామాజిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యం, ధైర్యంగా ఇచ్చిన వ్యాఖ్యానాలు ఆమెను అందరి దృష్టిని ఆకర్షించేలా చేశాయని అభినందించారు.యువతలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం గాయత్రి విజయంపై డిసిఓ శ్రీదేవి, ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి తమ ఆనందం వ్యక్తం చేస్తూ "రాజ్యాంగం, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై మరింత అవగాహన కలిగించడంలో ఈ మాక్ అసెంబ్లీ మంచి వేదికగా నిలిచిందని భవిష్యత్‌లో ప్రజలకు సేవ చేసే మార్గంలో ఇది గొప్ప ప్రేరణ" అని తెలిపారు.తదనంతరం డిసిఓ శ్రీదేవి, ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి, ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, పలువురు నాయకులు, యువకులు గాయత్రిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, రామచంద్రుడు, ఎర్ర బజారు, ఎస్ఎంసి చైర్మన్ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ రాంబాబు, సంధ్యపోగు సతీష్ , కిరణ్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జెండా ప్రజలకు, ప్రజాస్వామ్యానికి నిజమైన అండ



ఏఐసిసి పరిశీలకురాలు రాజస్థాన్ శాసనసభ్యురాలు, శిఖా మీల్ బరాలా.



**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు, ప్రజాస్వామ్యానికి, దేశానికి నిజమైన అండ మూడు రంగుల కాంగ్రెస్ జెండా అని రాజస్థాన్ రాష్ట్ర చోము నియోజకవర్గ శాసనసభ్యురాలు శిఖా మీల్ బరాలా అన్నారు. . చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఏఐసీసీ ఆదేశం మేరకు సంఘటన్ శ్రీ జన్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శిఖా మీల్ బరాలా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలన్న ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నా దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షించబడాలన్న కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతమైనప్పుడే దేశంలో ప్రజా హక్కులు ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉంటాయని అందుకే కాంగ్రెస్ పార్టీ పాలన అవసరమని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయినప్పుడే పేద ,దిగువ మధ్యతరగతి మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని రైతు రైతు కూలీ కళ్ళలో ఆనందం వెల్లి విరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను స్వయంగా కలిసి వారి అభిప్రాయం మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియామకం చేపట్టడం జరుగుతుందని ఆ ప్రక్రియలో భాగంగానే పిసిసి ప్రధాన కార్యదర్శులు కుర్షీదా బేగం, తోట శివ నాగేశ్వరరావులతో కలిసి పల్నాడు జిల్లా అంతా పర్యటిస్తున్నామని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఆలోచించి సమర్థుడైన నాయకుడి ఎంపికలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కుర్షీదా బేగం మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి తెలుగుదేశం, బిజెపి జనసేన, వైకాపా పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దడం కోసం బలమైన సమర్థుడైన నాయకుని ఎంపిక చేయడం కోసమే తాము రావడం జరిగిందని అన్నారు. మరో పిసిసి పరిశీలకుడు తోట శివనాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారని వారిని సమీకరించగల సమర్థులైనటువంటి వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించాలని లక్ష్యంతోనే మీ వద్దకు వచ్చామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ మన జిల్లా కాంగ్రెస్ ను నాయకులు కార్యకర్తలు అందరి సహకారంతో ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుదామని పార్టీ పెద్దల సూచనలను తీసుకొని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం ప్రసన్న మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజీ షేక్ సలాం ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కరీమూన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి, షేక్ బాజీ, కోవూరి శ్రీధర్ ఎరగళ్ళ రవి, ఎడ్లపాడు నాదెండ్ల చిలకలూరిపేట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి నరసింహారావు షేక్ బాజీ మద్దాలి శ్రీనివాసరావు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు, బి. శ్రావణ్ కుమార్ సింగ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు,బిసి నాయకులు కొండేబోయిన శ్రీనివాసరావు మార్టూరి శ్రీనివాసరావు తాళ్లూరి రామారావు కుంచాల సాంబశివరావు, గుంజి పోతురాజు కుంచాల ఆంజనేయులు కుంచాల ఏడుకొండలు మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షేక్ బీరువాల హుస్సేన్ చిట్టాపురం సైదావలి, షేక్ నాసర్వలి, షేక్ నయీమ్, షేక్ నసురుద్దీన్, నాయబ్ పెద్ద బుజ్జి, చెత్త జిలాని, షేక్ లాలు సాహెబ్, షేక్ చాన్ సా, షేక్ ఆలీ, షేక్ మస్తాన్ వలి, ఎండి అక్బర్, షేక్ సుభాని షేక్ ఇస్మాయిల్ భారత జాతీయ విద్యార్థి సంఘం నాయకులు షేక్ బాషా, మంచా పరిమళ షెడ్యూల్డ్ తెగల కాంగ్రెస్ నాయకులు కేతావత్ సాంబశివ నాయక్ కేతావత్ భీమా నాయక్ సిద్ధబత్తుని రామకోటేశ్వరరావు, సిహెచ్ ఎలిజిబెత్ రాణి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి.**

అభివృద్ధి చెందుతున్న కులాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135 వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి రాజస్థాన్ చోము నియోజకవర్గ శాసన సభ్యురాలు పల్నాడు జిల్లా సంస్థాగత ఎన్నికల పర్యవేక్షకురాలు శిఖామీల్ బరాలా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు మహాత్మ జ్యోతిరావు చిత్రపటానికి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు.

# స్వల్ప వాగ్వాదం తో ముగిసిన కౌన్సిల్ సాధారణ సమావేశం





**సమావేశాన్ని వాకౌట్ చేసిన వైసీపీ సభ్యులు...**

**ఎజెండాలోని 6,7,అంశాలపై అభ్యంతరం తెలిపిన టీడీపీ సభ్యులు..**

**చిలకలూరిపేట నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మైలవరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో వైసీపీ కి చెందిన వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు, 11 వ వార్డు కౌన్సిలర్ మానుకొండ మాధవి రెడ్డి ,కో ఆప్షన్ మెంబర్ మస్తాన్ రావు చైర్మన్ షేక్ రఫాని,అధికారుల మధ్య స్వల్ప వాగ్వివాదం తో కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది, వివరాల్లోకి వెళితే ఎజెండాలోని16 అంశాలను చదివిన అనంతరం 16 అంశం పై అవార్డు కౌన్సిలర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామమైన మనుకొండవారి పాలెం గ్రామాన్ని మునిసిపలిటిలో కొనసాగిస్తున్నారా లేదా ? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు,అదే విధముగా మా గ్రామంలో మంజూరైన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పట్టణంలోని పాత గవర్నర్ మెంట్ హాస్పిటల్ ఆవరణలో నిర్మించేందుకు అభ్యంతరం తెలిపారు, ఈ విషయం పై వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు కు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి అధికారులకు స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది దీనిపై మున్సిపల్ ఈ అంశాన్ని ఆమోదిస్తున్నామని మీకు అభ్యంతరం ఉంటే డీసెంట్ ఇవ్వాలని చైర్మన్ తెలపడంతో వైసీపీ సభ్యులు సమావేశాన్ని వాకౌట్ చేసి బయటకు వెళ్లారు,



**గుండయ్య పేరు పెట్టండి మాకు అభ్యంతరం లేదు..**

14 వ అంశం పై మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు పుర ప్రజల కోసం పరిపాలన సౌలభ్యం కోసం తన ఆస్తులను ప్రభుత్వ కార్యాలయాలకు, సత్రాల కట్టించిన, పేదాలకు దానం చేసిన వ్యక్తి పేరు కాకుండా ముక్కు మొఖం తెలియని ,వ్యక్తి చిల్లి గవ్వ దానం చేయని వ్యక్తుల పేర్లు పెట్టటం ఏమిటని సూటిగా ప్రశ్నించారు,మైలవరపు గుండయ్య లాంటి మహోన్నతమైన వ్యక్తి పేరు తొలగించి , మైలవరపు రామానంద పేరు పెట్టటమేమిటి అని అభ్యంతరం తెలియజేయడమే కాకుండా తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు , టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పాములపాటి శివ కుమారి లు 6,7,అంశాలపై అభ్యంతరం తెలిపారు ఈ రెండు అంశాలను పున పరిశీలించాలని అధికారులకు ,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని లకు సూచనలు చేశారు దీంతో సాధారణ సమావేశం స్వల్ప వాగ్వాదం నడుమ ముగిసింది.

# పదవ తరగతి విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఏలేశ్వరం, నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఎర్రవరం గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యంత ఫలితాలతో ఉత్తమ విద్యను అందిస్తున్న విజ్ఞాన జ్యోతి జూనియర్ కాలేజ్ క్యాంపస్ నందు పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ నాగేశ్వరరావు తెలిపారు ప్రతి సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మా కళాశాల ద్వారా వారి ప్రతిభను పెంపొందించుకోవడం కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాం అదేవిధంగా ఈ ఏడాది కూడా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాము ఇందులో భాగంగా 80 మార్కులు పేపర్ తో విద్యార్థులు ఎలాంటి రుసుము లేకుండా ఈ పరీక్షకు డిసెంబర్ 14వ తారీఖున హాజరై ఈ పరీక్షను రాసి బహుమతులను గెలుచుకోవలసిందిగా విద్యార్థులకు తల్లిదండ్రులకు చైర్మన్ బి లక్ష్మి తెలిపారు మరియు ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి 5000 రెండో బహుమతి 3000 మూడో బహుమతి 2000 చొప్పున గెలుపొందిన విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని డైరెక్టర్ టీవీవి రమణ తెలిపారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.......


# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం నవంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానమునిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీనటరాజ కూచిపూడి నాట్య నిలయం, నరసరావుపేట, పల్నాడు జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, తాండవనృత్యకరి, ఓం నమశ్శివాయా, అఖిలాండేశ్వరి, శివపంచాక్షరి తదితర గీతాలకు శ్రీవల్లి, కార్తిక, నిత్య, గీతిక లేఖన, చరిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# మీ మెదడు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉండాలన్నా.. చురుగ్గా పనిచేయాలన్నా.. వీటిని పాటించండి..!



కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాగో మన శరీరానికి మెదడు అలాగ పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి కంప్యూటర్ హార్డ్ డిస్క్ కన్నా మెదడు ఇంకా ఎక్కువ పనులనే నిర్వహిస్తుంది. కేవలం మెమొరీ స్టోరేజ్ కోసం మాత్రమే కాదు, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనా శక్తికి, చర్యలు, ప్రతిచర్యలకు ఇలా అనేక రకాల క్రియలను నిర్వహించేందుకు మెదడు నిరంతరం పని చేస్తూనే ఉంటుంది. అయితే మెదడు యాక్టివ్‌గా ఉండే విధానాన్ని బట్టి వ్యక్తి తెలివితేటలు, ప్రతిభాపాటవాలు మారుతాయి. కొందరి మెదడు మరీ అతి యాక్టివ్ గా పనిచేస్తుంది. అలాంటి వారి మేథస్సు అధికంగా ఉంటుంది. వారు అన్నింట్లోనూ రాణిస్తారు. ఇక మెదడు యాక్టివ్‌గా ఉండాలన్నా, తెలివితేటలు పెరగాలన్నా మనం రోజూ కొన్ని రకాల పనులను చేయాల్సి ఉంటుంది. అలాగే పలు ఆహారాలను కూడా తీసుకోవాలి. దీని వల్ల మెదడును చురుగ్గా పనిచేసేలా చేయవచ్చు.

**పజిల్స్, హాబీలు..**

మెదడు చురుగ్గా పనిచేయాలంటే రోజూ గణిత సంబంధ సమస్యలను పరిష్కరిస్తుండాలి. అలాగే పజిల్స్ పూర్తి చేయాలి. మెదడుకు మేత పెట్టే ప్రశ్నలకు సమాధానాలను రాబట్టాలి. ఈ విధంగా చేయడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్ గా మారుతుంది. ఉత్తేజంగా పనిచేస్తారు. అలాగే ఎవరికి ఉన్న హాబీలను రోజూ వారు పూర్తి చేయాలి. అంటే ఉదాహరణకు పెయింటింగ్, సంగీతం వినడం, పుస్తకాలను చదవడం, ప్రకృతిలో గడపడం వంటివన్నమాట. ఈ హాబీలను రోజూ పాటిస్తుంటే మెదడుకు ప్రశాంతత లభిస్తుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వీలైనంత సేపు వ్యాయామం చేయాల్సి ఉంటుంది. వ్యాయామం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. మెదడుకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా పనిచేస్తారు.

**క్యాలరీలు, వ్యాధులు..**

ఇక నిత్యం మన శరీరానికి కావల్సిన ఆహారం మోతాదు కన్నా కాస్త తక్కువ మోతాదులో ఆహారాన్ని తినాలి. అంటే రోజూ ఒక వ్యక్తి సుమారుగా 2వేల క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తింటుంటే కాస్త తక్కువగా.. అంటే.. సుమారుగా 1800 లేదా 1900 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తినాలన్నమాట. దీని వల్ల కూడా మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల మెదడు వయస్సు తగ్గుతుందట. అంటే మెదడు కూడా యవ్వనంగా ఉంటుందని చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చాలా మంది హైబీపీ, డయాబెటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. కానీ ఈ వ్యాధులను నియంత్రణలో ఉంచుకుంటే లేదా రాకుండా చూసుకుంటే అలాంటి వారి మెదడు కూడా యాక్టివ్‌గా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు.

**ఆహారాలు..**

మద్యం సేవించడం, పొగ తాగడం మానడం వల్ల కూడా మెదడు యాక్టివ్‌నెస్ పెరుగుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మెదడు చురుగ్గా ఉండాలంటే మనస్సును ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. కోపం పనికిరాదు. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాదు, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇక నిత్యం తగినన్ని గంటలపాటు నిద్రించడం, తలకు ఎలాంటి దెబ్బలు లేదా గాయాలు తగలకుండా చూసుకోవడం వంటి పనుల వల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యానికి పలు ఆహారాలు కూడా దోహదం చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటున్నా కూడా మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు గుడ్లు, చేపలు, ఆలివ్ ఆయిల్, మటన్ లివర్, అవకాడో వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా మెదడు చురుగ్గా మారుతుంది. ఈ విధంగా మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు గాను ఆయా పనులతోపాటు ఆయా ఆహారాలు కూడా ఎంతగానో దోహదం చేస్తాయి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559